# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ









తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 2 బులిటెన్ : 265 (కాంప్లిమెంటరీ కాపీ) 11-6 - 2024 పేజీలు : 14 Digital Edition




## మోదీ కేబినెట్ లో విద్యాధికులే అధికం..

- మాస్టర్స్ డిగ్రీలు పూర్తి చేసిన ప్రధాని మోదీ, రాజ్‌నాథ్ సింగ్
- ఎంబీఏ పూర్తి చేసిన ముగ్గురు మంత్రులు
- పోస్టు గ్రాడ్యుయేషన్ పాసైన 10 మంది మినిస్టర్లు
- పట్టభద్రులుగా ఆరుగురు అమాత్యులు
- ఆరుగురు న్యాయవాదులకు మంత్రి పదవులు

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కొత్త కేబినెట్ ఆదివారం రాత్రి కొలువుదీరింది. మొత్తం 72 మందితో కేంద్ర మంత్రి మండలి ఏర్పడింది. 30 మంది కేబినెట్ మంత్రులు, ఐదుగురు స్వతంత్ర హోదా కలిగిన సహాయ మంత్రులు, 36 మంది సహాయ మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. అయితే ఆసక్తికరంగా కేంద్ర కేబినెట్ హోదా దక్కించుకున్న మంత్రుల్లో ఏకంగా ఆరుగురు న్యాయవాదులు ఉన్నారు. ఇక ముగ్గురు ఎంబీఏ డిగ్రీ పొందినవారు, పది మంది పోస్ట్ గ్రాడ్యుయేట్లు ఉన్నారు. వివరాలు 2లో



### ప్రభుత్వంలో పవర్ స్టార్
## జనసేనానికే హోంశాఖ

- డిప్యూటీ సీఎం సహా మరో కీలక శాఖ
- చంద్రబాబు ప్రతిపాదన.. పవన్ ఓకే
- కేబినేట్ కూర్పుపై బాబు ఫోకస్
- రేపు బెజవాడలో కూటమి భేటీ
- 26 మందితో మంత్రి మండలి ప్రమాణం?
- టీడీపీకి 22 బెర్త్ లు
- జనసేనలో అయిదారుగురు ఆశావహులు
- బీజేపీకి ఒకటా? రెండా?
- మిత్రులకు ఎన్ని బెర్త్ లో సస్పెన్స్

(విజయవాడ ప్రతినిధి):

కొద్ది రోజులుగా ఏపీలో నూతన ప్రభుత్వంలో జనసేన అధినేత చేరుతారా లేదా అనే ఒక సందిగ్ధత పవర్ స్టార్ ఓ క్లారిటీ ఇచ్చారని తెలుస్తోంది. చంద్రబాబు సూచన మేరకు పవన్ భవిష్యత్ బాధ్యతల పైన ఒక నిర్ణయానికి వచ్చారట. ఈ స్థితిలో కొత్త ప్రభుత్వంలో పవన్ పాత్ర సుస్పష్టమైంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుకే ప్రాధాన్యం ఇవ్వాలని పవన్ కళ్యాణ్ అని తేల్చి చెప్పారని తెలుస్తోంది. వివరాలు 2లో




### గులాబీ బాస్ కీలక నిర్ణయం..
### కేటీఆర్ ఔట్.. ఆ పదవి ఎవరికంటే..?

లోక్‌సభ ఎన్నికల ఫలితాలు బీఆర్ఎస్‌కు ప్రతికూలంగా రావడంతో గులాబీ బాస్ తీవ్ర నిరాశకు గురయ్యారు. కేసీఆర్‌తో పాటు బీఆర్ఎస్ నేతలకు ఎన్నికల ఫలితాలు నిరాశ కలిగించాయి. బీఆర్ఎస్ అధినేత వైఖరితో పాటు పార్టీలో కుటుంబ సభ్యుల పెత్తనంతోనే పార్టీకి ఈ పరిస్థితి వచ్చిందంటూ లోపల, బయట పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అహంకారపూరిత వైఖరి పార్టీకి నష్టం చేస్తుందని కొందరు నాయకులు అభిప్రాయపడుతున్నారు. వివరాలు 2లో



### రేవంత్ చేతుల మీదుగా
## టెన్త్ విద్యార్థులకు సత్కారం

హైదరాబాద్ : గవర్నమెంట్ స్కూల్ పదో తరగతిలో టాపర్ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు రవీంద్ర భారతిలో ఇవాళ సన్మాన కార్యక్రమం నిర్వహించారు..
వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా రేవంత్ పదో తరగతిలో ఉత్తమ ఫలితాలను అందించిన విద్యార్థులను సత్కరించారు.
. వారికి జ్ఞాపికలతో పాటు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. వివరాలు 2లో



### తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి కృషి చేస్తా..: కిషన్ రెడ్డి

న్యూఢిల్లీ: మోదీ కేబినెట్ లో మరోసారి చోటు దక్కడం చాలా సంతోషంగా ఉందని, ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి శుభాకాంక్షలు తెలుపుతున్నానని కేంద్రమంత్రి కిషన్ రెడ్డిఅన్నారు. సోమవారం ఆయన ఢిల్లీ లో ఏబీఎన్ ఆంధ్రజ్యోతి (%టాదీచీ-టాఅస్త్రతీఖయిఎశీష్ట్రం%)తో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటిసారిగా కేబినెట్ మంత్రిగా పనిచేశానని, ఇప్పుడు రెండోసారి కేంద్ర మంత్రిగా అవకాశం వచ్చిందని చెప్పారు. కేంద్ర క్యాబినెట్‌లో ఎలాంటి శాఖ ఇచ్చిన సమర్థవంతంగా పనిచేస్తానని స్పష్టం చేశారు. తనను ఎంపీగా గెలిపించిన సికింద్రాబాద్ ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు.

### గొర్రెల స్కామ్ దర్యాప్తులో
## స్పీడు పెంచిన ఏసీబీ..

హైదరాబాద్: తెలంగాణ లో గొర్రెల స్కామ్ దర్యాప్తులో ఏసీబీ అధికారులుపెంచారు. నిందితులను ఏసీబీ కస్టడీ లోకి తీసుకుని విచారిస్తున్నారు.




2లో

### మోదీ కేబినెట్ లో ఏడుగురు మహిళలకు చోటు

ప్రధాని మోదీ మంత్రివర్గంలో ఈసారి మహిళా మంత్రుల సంఖ్య తగ్గింది. ఎన్డీయే మంత్రులు ప్రమాణస్వీకారం చేసిన క్రమంలో మొత్తం ఏడుగురు మహిళలను మంత్రి పదవులు వరించగా వారిలో ఇద్దరికి కేబినెట్ హోదా దక్కింది. 2లో



## ప్రభుత్వంలో పవర్ స్టార్ : జనసేనానికే హెూంశాఖ


**డిప్యూటీ సీఎం సహా మరో కీలక శాఖ**
**చంద్రబాబు ప్రతిపాదన.. పవన్ ఓకే**
**కేబినేట్ కూర్పుపై బాబు ఫోకస్**
**రేపు బెజవాడలో కూటమి భేటీ**
**26 మందితో మంత్రి మండలి ప్రమాణం?**
**టీడీపీకి 22 బెర్త్ లు**
**జనసేనలో అయిదారుగురు ఆశావహులు**
**బీజేపీకి ఒకటా? రెండా?**
**మిత్రులకు ఎన్ని బెర్త్ లో సస్పెన్స్**

(విజయవాడ ప్రతినిధి):

కొద్ది రోజులుగా ఏపీలో నూతన ప్రభుత్వంలో జనసేన అధినేత చేరుతారా లేదా అనే ఒక సందిగ్ధత పవర్ స్టార్ ఓ క్లారిటీ ఇచ్చారని తెలుస్తోంది. చంద్రబాబు సూచన మేరకు పవన్ భవిష్యత్ బాధ్యతల పైన ఒక నిర్ణయానికి వచ్చారట. ఈ స్థితిలో కొత్త ప్రభుత్వంలో పవన్ పాత్ర సుస్పష్టమైంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుకే ప్రాధాన్యం ఇవ్వాలని పవన్ కళ్యాణ్ అని తేల్చి చెప్పారని తెలుస్తోంది. ఏపీలో ఎన్డీఏ ప్రభుత్వంలో పవన్ కళ్యాణ్ కీలక బాధ్యతలకు అంగీకరంచార ని సమాచారం. . ప్రస్తుతం చేతిలో సినిమాలు ఉండటంతో మంత్రివర్గంలో చేరాలా వద్దా అనే అంశం పైన ఆయన కొన్ని రోజులుగా డైలమాలో ఉన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో భాగంగా ప్రభుత్వంలో చేరాలని నిర్ణయించారు. తాజాగా, ఒక జాతీయ మీడియాతో పవన్ ఈ విషయాన్ని స్పష్టం చేసారు. ఇదే అంశం పైన చంద్రబాబు, పవన్ మధ్య చర్చలు జరిగినట్లు తెలుస్తోంది. జనసేనకు నాలుగు మంత్రి పదవులు దక్కనున్నట్లు సమాచారం. జనసేన నుంచి ఎవరికి మంత్రి పదవులు ఇవ్వాలి.. ఏ శాఖలు ఇవ్వాలనే దాని పై ఇద్దరూ ఒక నిర్ణయానికి వచ్చారని ప్రచారం జరుగుతోంది.

**డెప్యూటీ సహా .. కీలక శాఖలు**

చంద్రబాబుతో పాటుగానే పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయటం ఖాయమైనట్లు సమాచారం. ఇక..పవన్ కల్యాణ్ కు కీలక శాఖలు ఇవ్వాలని చంద్రబాబు నిర్ణయించారు. అందులో భాగంగా గత అయిదేళ్ల కాలంలో రాష్ట్రంలో శాంతి భద్రతలు విఫలమయ్యాయని చంద్రబాబు, పవన్ ప్రతీ సభలోనూ అన్నారు. అదే సమయంలో జగన్ ప్రభుత్వంలో స్థానిక సంస్థలు, పంచాయితీలకు అధికారాలు,.. నిధులు ఇవ్వకపోవటం పైన పవన్ ఆగ్రహం వ్యక్తం చేసారు. దీంతో..ఏపీలో కీలకమైన ఈ అంశాల పైన పవన్ తానే ప్రత్యేకంగా బాధ్యత తీసుకోవాలని భావిస్తున్నారు. ఇదే అంశం పైన చంద్రబాబుతో నూ చర్చలు జరిగినట్లు సమాచారం. ఈ స్థితిలో డిప్యూటీ సీఎం హెూదాలో పవన్ కు హెూం శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖలు ఖరారు చేసినట్లు విశ్వసనీయ సమాచారం. కేంద్రంలో జనసేనకు



మంత్రి పదవి దక్కకపోవటంతో ఏపీలో జనసేనకు 4-5 శాఖలు కేటాయించాలని పవన్ కోరినట్లు తెలుస్తోంది. తొలి సారిగా అసెంబ్లీలో అడుగు పెడుతూనే..పవన్ తీసుకొనే కొత్త బాధ్యతల నిర్వహణ పైన ఆసక్తి కనిపిస్తోంది.

**రేపు ఏపీ కూటమి భేటీ**

కేబినేట్ కూర్పుపై ఏపీ కూటమి ఎమ్మెల్యేలు మంగళవారం విజయవాడలోని కన్వెన్షన్ హాలులో సమావేశం కానున్నారు. ఉదయం తొమ్మిదిన్నర గంటలకు జరగనున్న ఈ సమావేశంలో టీడీపీ, జనసేన, బీజేపీకి చెందిన ఎమ్మెల్యేలు హాజరవుతున్నారు. ఈ భేటీలో ఎల్పీ నేతగా చంద్రబాబును ఎన్నుకోనున్నారు. బుధవారం ఉదయం దాదాపు పదకొండున్నర గంటల సమయంలో సీఎంగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

**మిత్రులకు ఎన్ని బెర్త్ లో**

%జనసేన నుంచి నలుగురైదుగు రు మంత్రి పదవుల కోసం పోటీ పడుతున్నట్లు తెలుస్తోంది. ఈసారి మంత్రులుగా ఎంతమంది ప్రమాణ స్వీకారం చేస్తారనేది ఆసక్తికరంగా మారింది. మొత్తం సీఎంతో కలిసి 26 మందికి ఛాన్స్ ఉంది. ఆ లెక్కన కొత్త జిల్లాలు 26 ఉన్నాయి. జిల్లాకు ఒకరికి మంత్రిగా ఛాన్స్ ఇస్తారా? లేదా అన్నది ఆసక్తికరంగా మారింది. టీడీపీ నుంచి సీనియర్లు ఈసారి పదవులు ఆశిస్తున్నారు. ఈసారి ఎక్కువ సీట్లు గెలుచుకోవడంతో ఆశావహుల సంఖ్య ఎక్కువగానే ఉంది. ఈ రోజు..రేపు పవన్..బీజేపీ నేతలతో చంద్రబాబు కేబినెట్ కూర్పు పైన తుది కసరత్తు జరుగుతోంది. ఇందులో మంత్రుల పేర్లు..శాఖలు ఖరారు కానున్నాయి. కొత్త ఎన్నికైన మహిళలకు అవకాశం ఇవ్వనున్నారు. లేదంటే రెండున్నర ఏళ్లకు కేబినెట్‌ను మార్చే అవకాశాన్ని తోసిపుచ్చలేమని అంటున్నారు. దాదాపుగా 22 మంది టీడీపీ ఎమ్మెల్యేలను మంత్రి మండలిలోకి తీసుకోవాలన్నది అధినేత ఆలోచనగా పార్టీ వర్గాలు చెబుతున్నాయి. జనసేనకు మూడు, బీజేపీకి ఒకటి ఇవ్వవచ్చని అంటున్నారు.

## మోదీ కేబినెట్ లో విద్యాధికులే అధికం..

**మాస్టర్స్ డిగ్రీలు పూర్తి చేసిన ప్రధాని మోదీ, రాజ్‌నాథ్ సింగ్**
**ఎంబీఏ పూర్తి చేసిన ముగ్గురు మంత్రులు**
**పోస్టు గ్రాడ్యుయేషన్ పాసైన 10 మంది మినిస్టర్లు**
**పట్టభద్రులుగా ఆరుగురు అమాత్యులు**
**ఆరుగురు న్యాయవాదులకు మంత్రి పదవులు**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కొత్త కేబినెట్ ఆదివారం రాత్రి కొలువుదీరింది. మొత్తం 72 మందితో కేంద్ర మంత్రి మండలి ఏర్పడింది. 30 మంది కేబినెట్ మంత్రులు, ఐదుగురు స్వతంత్ర హెూదా కలిగిన సహాయ మంత్రులు, 36 మంది సహాయ మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. అయితే ఆసక్తికరంగా కేంద్ర కేబినెట్ హెూదా దక్కించుకున్న మంత్రుల్లో ఏకంగా ఆరుగురు న్యాయవాదులు ఉన్నారు. ఇక ముగ్గురు ఎంబీఏ డిగ్రీ పొందినవారు, పది మంది పోస్ట్ గ్రాడ్యుయేట్లు ఉన్నారు.

ప్రధాని నరేంద్ర మోదీ, రాజ్‌నాథ్‌సింగ్ మాస్టర్స్ డిగ్రీలు చేయగా, మంత్రుల జాబితాలో నితిన్ గడ్కరీ, జేపీ నడ్డా, పీయూష్ గోయల్, సర్బానంద సోనోవాల్, భూపేందర్ యాదవ్, కిరెన్ రిజిజు న్యాయవాద పట్టాలు పొందారు. ఇక రాజ్‌నాథ్ సింగ్, శివరాజ్ సింగ్ చౌహాన్, నిర్మలా సీతారామన్, ఎస్. జైశంకర్, ధర్మేంద్ర ప్రధాన్, డాక్టర్ వీరేంద్ర కుమార్, మన్సుఖ్ మాండవీయ, హర్దీప్ సింగ్ పూరి, అన్నపూర్ణా దేవి, గజేంద్ర సింగ్ షెకావత్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు.

మరోవైపు కేంద్ర కేబినెట్‌లో చోటు దక్కించుకున్న మనోహర్ లాల్, హెచ్‌డీ కుమారస్వామిలతో పాటు జితన్ రామ్ మాంఝీ, రాజీవ్ రంజన్ (లలన్ సింగ్), ప్రహ్లాద్ జోషి, గిరిరాజ్ సింగ్‌లతో సహా ఆరుగురు మంత్రులు పట్టభద్రులుగా ఉన్నారు.

## తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి కృషి చేస్తా..: కిషన్ రెడ్డి

న్యూఢిల్లీ: మోదీ కేబినెట్ లో మరోసారి చోటు దక్కడం చాలా సంతోషంగా ఉందని, ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి శుభాకాంక్షలు తెలుపుతున్నానని కేంద్రమంత్రి కిషన్ రెడ్డిఅన్నారు. సోమవారం ఆయన ఢిల్లీ లో ఏబీఎన్ ఆంధ్రజ్యోతి (%ూదీచీ ూఅస్త్రతీఖయఎశ్రీస్త్రఎ%)తో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటిసారిగా కేబినెట్ మంత్రిగా పనిచేశానని, ఇప్పుడు రెండోసారి కేంద్ర మంత్రిగా అవకాశం వచ్చిందని చెప్పారు. కేంద్ర క్యాబినెట్‌లో ఎలాంటి శాఖ ఇచ్చిన సమర్థవంతంగా పనిచేస్తానని స్పష్టం చేశారు. తనను ఎంపీగా గెలిపించిన సికింద్రాబాద్ ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు.

రెండు తెలుగు రాష్ట్రాల (ఆంధ్రప్రదేశ్ (%ూఅస్త్రతీఖ ూతీఖసవంస్త్ర%), తెలంగాణ (%ువశ్రీఖఅస్త్రఖఱఖ%)) అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రానికి గతంలో కూడా ఎన్నో ప్రాజెక్టులు తీసుకొచ్చానన్నారు. కొందరు రాజకీయంగా తనను విభేదించి.. కామెంట్లు చేసే మూరు?లను అసలు పట్టించుకోనన్నారు. రీజనల్ రింగ్ రోడ్డు టెక్స్‌టైల్ పార్కు, రైల్వే ప్రాజెక్టులు , కేంద్ర సంస్థలు తీసుకొచ్చానని కిషన్ రెడ్డి తెలిపారు

## రేవంత్ చేతుల మీదుగా టెన్త్ విద్యార్థులకు సత్కారం

హైదరాబాద్ : గవర్నమెంట్ స్కూల్ పదో తరగతిలో టాపర్ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు రవీంద్ర భారతిలో ఇవాళ సన్మాన కార్యక్రమం నిర్వహించారు.. వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ పదో తరగతిలో ఉత్తమ ఫలితాలను అందించిన విద్యార్థులను సత్కరించారు.. వారికి జ్ఞాపికలతో పాటు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తే బాగుండేదన్నారు. వందేమాతరం ఫౌండేషన్ ఇలాంటి మంచి కార్యక్రమం ద్వారా మా బాధ్యతను గుర్తు చేసిందని, ప్రయివేట్ పాఠశాలలతో పోటీపడి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు రాణించడం ప్రభుత్వానికి గర్వకారణమన్నారు. కార్పొరేట్ పాఠశాలలతో తమ విద్యార్థులు పోటీపడటం తమ గౌరవాన్ని మరింత పెంచిందని, విద్యార్థిని విద్యార్థులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు రేవంత్ రెడ్డి.

అంతేకాకుండా.. '90శాతం ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ప్రభుత్వ పాఠాశాలల్లో చదివినవారే. నాతో సహా ప్రముఖ రాజకీయ నాయకులంతా ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో చదివినవారే.. విద్యార్థులు రావడం లేదని సింగిల్ టీచర్ పాఠశాలలను మూసివేసే పరిస్థితి గత ప్రభుత్వంలో ఉండేది.. మౌలిక వసతులపై దృష్టి కేంద్రీకరించకపోవడం వల్లే ఈ పరిస్థితి. కానీ సింగిల్ టీచర్ పాఠశాలలను మూసేయొద్దని మా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రతీ గ్రామం, ప్రతీ తండాకు విద్యను అందించేలా ప్రభుత్వం ముందుకెళుతుంది. శిథిలావస్థకు చేరిన అన్ని ప్రభుత్వ పాఠశాలల భవనాలను పునర్నిర్మించేందుకు రూ. 2వేల కోట్లతో పనులు ప్రారంభించాం. విద్యార్థులను బడిలో చేర్పించేందుకు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోంది.. ప్రభుత్వ పాఠశాలల నిర్వహణను మహిళా సంఘాలకు అప్పగించాం. గ్రీన్ ఛానెల్ ద్వారా నిధులు విడుదల చేయాలని అధికారులను ఆదేశించాం. ప్రభుత్వ పాఠశాలల్లో సెమీ రెసిడెన్షియల్ విధానాన్ని అమలు చేసే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోంది.

రెసిడెన్షియల్ స్కూల్ ద్వారా తల్లిదండ్రులకు పిల్లల సంబంధాలు బలహీనపడుతున్నాయని ఒక స్టడీ రిపోర్ట్ వచ్చింది. గ్రామాల్లో ఉండే పాఠశాలలపై నిర్లక్ష్యం వహించొద్దు.. విద్య మీద ప్రభుత్వం పెట్టేది ఖర్చు కాదు.. పెట్టుబడి.. విద్యపై పెట్టె పెట్టుబడి మన సమాజానికి లాభాన్ని చేకూరుస్తుంది.. త్వరలో విద్య, వ్యవసాయ కమిషన్ లను ఏర్పాటు చేసి నిరంతరం సమస్యలను పరిష్కరించే వెసులుబాటు కల్పించబోతున్నాం. మా ప్రభుత్వానికి భేషజాలు లేవు.. ఎవరైనా సలహాలు ఇస్తే స్వీకరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. 10/10 వచ్చిన విద్యార్థుల అడ్మిషన్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు ఆదేశిస్తున్నా%ొ% ఇంటర్మీడియట్ లోనూ స్టేట్ ర్యాంకులు సాధించి భవిష్యత్ లో రాణించాలని ఆకాంక్షిస్తున్నా.. మీకు ప్రజా ప్రభుత్వం ఉంది.. ప్రజా పాలనపై నమ్మకం కలిగించేలా ముందుకెళతాం.' అని సీఎం అన్నారు.

## గొర్రెల స్కామ్ దర్యాప్తులో స్పీడు పెంచిన ఏసీబీ..

హైదరాబాద్: తెలంగాణ లో గొర్రెల స్కామ్ (%ూస్త్రవవజూ ూఖఎ%) దర్యాప్తులో ఏసీబీ అధికారులుపెంచారు. నిందితులను ఏసీబీ కస్టడీ (%జబర్శీసఎ%)లోకి తీసుకుని విచారిస్తున్నారు. సోమవారం మాజీ పశు సంవర్ధక శాఖ ఎండీ రాంచందర్ నాయక్ కళ్యాణ్ లను కస్టడీకి తీసుకున్నారు. కాగా జ్యుడిషియల్ రిమాండ్‌లో ఉన్న పశు సంవర్ధక శాఖ మాజీ ఎండీ రామ్ చందర్ నాయక్.. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాజీ ఓఎస్డీ కళ్యాణ్ కుమార్‌లను మూడు రోజులపాటు ఏసీబీ కస్టడీకి కోర్టు అనుమతించింది.

దీంతో ఏసీబీ అధికారులు సోమవారం నుంచి మూడు రోజుల పాటు రామ్ చందర్ నాయక్, కళ్యాణ్‌లను కస్టడీ విచారణ చేయనున్నారు. గొర్రెల స్కామ్‌లో ఇప్పటికే 10 మందిని నిందితులుగా గుర్తించి పలువురిని అరెస్ట్ చేశారు. గొర్రెల స్కామ్‌లో మొదట రూ. 2.10 కోట్లు దారి మళ్ళినట్టు గుర్తించారు. పశు సంవర్ధక శాఖ మాజీ డైరెక్టర్ రామ్ చందర్ నాయక్ , ఓఎస్డీ కళ్యాణ్ అరెస్ట్‌తో రూ.700 కోట్ల స్కామ్ జరిగినట్లు ఏసీబీ గుర్తించింది. దీనికి సంబంధించి కీలక ఆధారాలు సేకరించింది. కస్టడీ విచారణలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. కాంట్రాక్టర్ మోహినూద్దిన్ పరారీలో ఉన్నాడు. అతని కోసం పోలీసులు గాలిస్తున్నారు.

## గులాబీ బాస్ కీలక నిర్ణయం..
## కేటీఆర్ ఔట్.. ఆ పదవి ఎవరికంటే..?

లోక్‌సభ ఎన్నికల ఫలితాలు బీఆర్ఎస్‌కు ప్రతికూలంగా రావడంతో గులాబీ బాస్ తీవ్ర నిరాశకు గురయ్యారు. కేసీఆర్‌తో పాటు బీఆర్ఎస్ నేతలకు ఎన్నికల ఫలితాలు నిరాశ కలిగించాయి. బీఆర్ఎస్ అధినేత వైఖరితో పాటు పార్టీలో కుటుంబ సభ్యుల పెత్తనంతోనే పార్టీకి ఈ పరిస్థితి వచ్చిందంటూ లోపల, బయట పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అహంకారపూరిత వైఖరి పార్టీకి నష్టం చేస్తుందని కొందరు నాయకులు అభిప్రాయపడుతున్నారు. దీంతో కేటీఆర్‌ను పార్టీలో కీలక బాధ్యతల నుంచి మార్చాలని గులాబీ బాస్ ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. కేటీఆర్ స్థానంలో కుటుంబంలోనే మరొకరికి కేటాయించాలా లేదా బయట వ్యక్తులకు అప్పగించాలా అనేదానిపై కేసీఆర్ సమాలోచనలు చేస్తున్నారట. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యతలు హరీష్‌రావుకు అప్పగించాలని లేదంటే ఎస్సీ, బీసీ సామాజికవర్గాల నుంచి ఎవరినైనా ఒకరిని ఎంపిక చేసే ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. రానున్నది ఎన్నికల కాలం కావడంతో పార్టీ శ్రేణులను ఏకతాటిపైకి తీసుకురాగలిగే నాయకులు ఎవరనేదానిపై గులాబి బాస్ ఫోకస్ చేశారట. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ క్లీన్‌స్వీప్ చేసింది. ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఆ పార్టీ స్థానిక సంస్థల్లో బలపడే ప్రయత్నం చేస్తోంది. దీంతో ఈసారి ఎన్నికలు ఏకపక్షంగా ఉండబోవని.. కాంగ్రెస్‌తో పాటు బీజేపీ నుంచి పోటీ ఉంటుందని.. ఇద్దరి మధ్య పోటీని తట్టుకుని పార్టీని గెలుపువైపు తీసుకెళ్లగలిగే నాయకుడికి కీలక బాధ్యతలు అప్పగించాలని కేసీఆర్ ఓ నిర్ణయానికి వచ్చారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మరికొద్దిరోజుల్లోనే బీఆర్ఎస్ సంస్థాగత మార్పులు తప్పవనే సంకేతాలు వెలువడుతున్నాయి.

**రేసులో ఎవరంటే..**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కేటీఆర్‌ను తప్పించి.. ఆ స్థానంలో హరీష్‌రావుకు అవకాశం కల్పిస్తారని ప్రచారం జరుగుతోంది. మరోవైపు పార్టీలో సీనియర్లకు ఎవరికైనా ఈ బాధ్యతలు అప్పగించవచ్చనే చర్చ లేకపోలేదు. ఓవైపు కుమార్తె కవిత ఢిల్లీ మద్యం పాలసీ




కేసులో జైలులో ఉండటంతో.. ఈ బాధ్యతలు ఎవరికి అప్పగిస్తే పార్టీకి ప్రయోజనం ఉంటుందనే కోణంలో కేసీఆర్ ఆలోచన చేస్తున్నారట. మరోవైపు హరీష్‌రావు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యతలు స్వీకరించేందుకు సానుకూలంగా లేనట్లు తెలుస్తోంది. కేసీఆర్ నేరుగా రంగంలోకి దిగి హరీష్‌కు బాధ్యతలు అప్పగిస్తే ఆయన ఎలా స్పందిస్తారనేది వేచి చూడాల్సి ఉంది.

**ఫ్యామిలీ పాలిటిక్స్ అనే ముద్ర..**


బీఆర్ఎస్‌పై ఫ్యామిలీ పార్టీ అనే ముద్ర పడింది. గత పదేళ్లలో కుటుంబ సభ్యులకు ఇచ్చిన ప్రాధాన్యత ఉద్యమకారులకు, సామాన్య కార్యకర్తలకు ఇవ్వలేదనే వాదన ఉంది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం ఆయనకు కొంత ఇబ్బంది కలిగించిందనే చర్చ ఉంది. దీంతో ఆ ముద్రలు తొలగించుకోవడానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని పార్టీ సీనియర్లలో ఒకరికి అప్పగించవచ్చనే ప్రచారం జరుగుతోంది. సంస్థాగత మార్పుల్లో భాగంగా గులాబీ బాస్ పార్టీ కీలక బాధ్యతలు ఎవరికి అప్పగిస్తారనే ఉత్కంఠ పార్టీ శ్రేణుల్లో కొనసాగుతోంది.

## మోదీ కేబినెట్ లో ఏడుగురు మహిళలకు చోటు

ప్రధాని మోదీ మంత్రివర్గంలో ఈసారి మహిళా మంత్రుల సంఖ్య తగ్గింది. ఎన్డీయే మంత్రులు ప్రమాణస్వీకారం చేసిన క్రమంలో మొత్తం ఏడుగురు మహిళలను మంత్రి పదవులు వరించగా వారిలో ఇద్దరికి కేబినెట్ హెూదా దక్కింది. అయిదుగు సహాయ మంత్రులుగా చోటు దక్కించుకున్నారు. గత ప్రభుత్వంలో 10 మంది మహిళా మంత్రులు ఉండటం గమనార్హం.

%మాజీ మంత్రి నిర్మలా సీతారామన్, బీజేపీ ఎంపీలు అన్నపూర్ణా దేవి, శోభా కరండ్లజే, రక్షా ఖడ్సే, సావిత్రీ ఠాకూర్, నిమూబెన్ భంభానియా, అప్నా దళ్ ఎంపీ అనుప్రియ పటేల్‌కు మంత్రి వర్గంలో చోటు సంపాదించుకున్నారు. మంత్రి వర్గంలో తిరిగి చోటు దక్కని వారిలో కేంద్ర మంత్రి స్మృతీ ఇరానీ, మేనకాగాంధీ, భారతీ పవార్, సాధ్వీ నిరంజన్ జ్యోతి, దర్శనా జార్దోశ్, మీనాక్షి లేఖీ, ప్రతిమా భౌమిక్ ఉన్నారు. . నిర్మలా సీతారామన్, దేవీలకు కేబినెట్ హెూదా దక్కింది. మిగతా వారు సహాయ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. దేవీ, ఖరండ్లజ్లే, ఖడ్సే, షెరావత్, పటేల్‌లకు కొత్తగా మంత్రివర్గంలో స్థానం దక్కింది. గత లోక్‌సభలో మొత్తం 78 మంది మహిళా ఎంపీలు ఉండగా ఈ సారి వారి సంఖ్య స్వల్పంగా తగ్గింది. ఇటీవలి ఎన్నికల్లో మొత్తం 74 మంది మహిళలు ఎంపీలుగా ఎన్నికయ్యారు.

## తెలంగాణలో మూడు రోజులపాటు వర్షాలు




తెలంగాణలో విస్తరించిన నైరుతి రుతుపవనాలు

ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశం

గంటకు 40 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షం పడవచ్చునని వెల్లడితెలంగాణలోని పలు జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం

తెలంగాణలో రానున్న మూడు రోజులు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. తెలంగాణలోని పలు ప్రాంతాల్లో నైరుతి రుతుపవనాలు విస్తరించాయి. ఈరోజు ఉత్తర అరేబియా సముద్రం, మహారాష్ట్రలోని మరికొన్ని ప్రాంతాల్లో రుతుపవనాలు విస్తరించనున్నాయి. నాసిక్, నిజామాబాద్, సుకుమా, విజయనగరం, ఇస్లాంపూర్ వరకు విస్తరించనున్నట్లు పేర్కొంది.

నైరుతి రుతుపవనాల విస్తరణ నేపథ్యంలో మూడ్రోజుల పాటు వర్షం కురిసే అవకాశముందని తెలిపింది. గంటకు 30 కిలో మీటర్ల నుంచి 40 కిలో మీటర్ల వేగంతో... ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. నల్గొండ, సూర్యాపేట, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూలు, వనపర్తి, నారాయణపేట, గద్వాల జిల్లాలలో వర్షం కురిసే అవకాశముందని తెలిపింది.

### తెలంగాణ బీజేపీ సారథి ఎవరు?

# హైకమాండ్ నిర్ణయం కోసం వెయిటింగ్

తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, సికింద్రాబాద్ ఎంపీ జి.కిషన్ రెడ్డికి కేంద్ర కేబినెట్‌లో చోటు లభించింది. కిషన్‌రెడ్డికి మంత్రి పదవి లభిస్తే తెలంగాణకు బీజేపీ కొత్త సారథి ఎంపిక ఉంటుందనేది భావనతో ప్రయత్నాలు ప్రారంభించారు. మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ, మెదక్ ఎంపీ రఘునందన్ తదితరులు ఈ పదవి కోసం గత కొద్ది రోజులుగా ప్రయత్నాలు చేస్తున్నారు. అటు కేంద్ర కేబినెట్‌లో చోటు కోసం, అలాగే ఇటు బీజేపీ అధ్యక్ష పదవి కోసం ఆశిస్తూ పైరవీలు చేస్తున్నారు.

ఈటెలకే అధిష్టానం మొగ్గ

బీజేపీ రథ సారథి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌కు ఇవ్వడానికి అధిష్టానం మొగ్గ చూపుతున్నట్లు ఆ పార్టీలో చర్చజరుగుతుంది. ఇవాళ ఢిల్లీలో కేంద్ర మంత్రి అమిత్ షాతో ఆయన సమావేశం కానున్నారు. ఆ తర్వాత భాజపా రాష్ట్ర అధ్యక్షుడిగా ఈటలను నియమిస్తూ అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉన్నట్టు తెలిసింది. తెలంగాణ ఉద్యమ సమయంలోనూ ఈటలకి ఉన్న విస్తృత పరిచయాలు, మంత్రిగా పనిచేసిన అనుభవం, సమర్ధవంతమైన నేతగా ఆయనకు గుర్తింపు ఉంది. ఈ ఇమేజ్ దృష్టిలో పెట్టుకొని అధిష్టానం పరిశీలనకు తీసుకున్నట్లు తెలిసింది.

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో

%తెలంగాణ అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో పార్టీ పుంజుకుంది. గ్రామీణ ప్రాంతాల్లో బీజేపీ మరింత బలోపేతం కావడానికి స్థానిక సంస్థల ఎన్నికలు వేదికగా తీసుకోవాలి. ఇదే



సమయంలో పార్టీ సారథిగా సమర్ధవంత నాయకుడు అవసరమని బీజేపీ అధిష్టానం గుర్తించింది. పార్టీ పదవి కోసం ఆశిస్తున్న వారిలో ఉద్యమ చరిత్ర గల ఉన్న నేతల్లో ఈటెల రాజేందర్ కు మంచి గుర్తింపు ఉంది. కనుక ఆయన వైపు అధిష్టనం మొగ్గు చూపుతున్నట్లు ఉంది.

# జెఈఈ అడ్వాన్స్డ్ ఫలితాల్లో మెరిసిన సి ఓ ఈ విద్యార్థులు

**జెఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో 4మందికి జాతియ స్థాయి ర్యాంకులు**
**1171 ర్యాంకుతో కళాశాల టాపర్ గా నిలిచిన ఆడె నవనీత్**
**అభినందించిన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్,ఆర్సీఓ కొప్పుల స్వరూపరాణి**
**ప్రిన్సిపాల్ ను ఘనంగా సన్మానించిన పేరెంట్స్ కమిటీ**

ప్రజా గొంతుక న్యూస్:

మంచిర్యాల జిల్లా సోమవారం.పరీక్షలు ఏవైతేనేం ఫలితాల్లో ప్రభంజనమే అన్నట్లుగా బెల్లంపల్లి సిఓఈ విద్యార్థులు విజయాలు సాదించి తమకు తిరుగులేదనిపిస్తున్నారు.ఆదివారం ఎన్టీఏ వెల్లడించిన జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్సీ(సిఓఈ) బెల్లంపల్లి జాతీయ స్థాయి ఉత్తమ ర్యాంకులతో అబ్బురపరిచింది.

కళాశాల నుండి హాజరైన 9 మంది విద్యార్థుల్లో నలుగురు క్వాలిఫై కావడమేకాకుండా జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించి ఔరా అనిపించారు.వీరిలో ఆడె నవనీత్ 1171 ర్యాంక్ తో కళాశాల టాపర్ గా నిలిచాడు.అదేవిధంగా దుర్గం చరణ్ తేజ్(2778),వెలుతురు అఖిల్(3679),రాంటెంకి శివ(7476)లు జాతీయస్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించినట్లు ప్రిన్సిపాల్ ఐనాల సైదులు తెలిపారు.






అభినందించిన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్

జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించి బెల్లంపల్లి ప్రతిష్టను పెంచిన సిఓఈ విద్యార్థులు అభినందనీయులని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు.ఫలితాలు వెల్లడయిన సందర్భంగా ఫోన్ లో విద్యార్థులను పలకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక ప్రణాళికతో నాణ్యమైన విద్యను గ్రామీణ పేదింటి బిడ్డలకు అందించడానికి నిర్విరామంగా క్రుషిచేస్తున్న అధ్యాపకులను సమాజం గుర్తిస్తుందన్నారు.ఉత్తమ ఫలితాలతో ముందజలో ఉంటున్న సిఓఈ ఇతర విద్యాసంస్థలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు.అదేవిధంగా ఆదిలాబాద్ రీజియన్ సంక్షేమ గురుకులాల ఆర్సిఓ కొప్పుల స్వరూపరాణి విద్యార్థులను అభినందించారు.

క్వాలిఫై అయిన విద్యార్థులకు జోసా కౌన్సిలింగ్ లో ర్యాంకుల ఆధారంగా పలు ఐఐటి ల్లో సీట్లు కెటాయింపు జరుగుతుందని ప్రిన్సిపాల్ తెలిపారు.విద్యార్థులను ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ కె.రాజ్ కుమార్,అధ్యాపకులు నాగిని శ్రీరామవర్మ,పిన్నింటి కిరణ్,చందా లక్ష్మీనారాయణ, మిట్టా రమేష్,కట్ల రవీంధర్,ముద్దసాని శోభ,అవునూరి రవి,అల్లూరి వామన్,తదితరులు అభినందించారు. ఈ సందర్భంగా సిఓఈ ప్రిన్సిపాల్ ఐనాల సైదులును బెల్లంపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మ కారుకూరి రాంచందర్,పేరెంట్స్ కమిటీ ఘనంగా సన్మానించారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లోని పేద పిల్లలకు చదువు విలువ తెలిపి ఒత్తిడి లేకుండా వారిలోని నైపుణ్యాలను వెలికితీస్తూ ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న బెల్లంపల్లి సిఓఈ రాష్ట్రంలోనే ఉత్తమంగా నిలిచిందన్నారు. నిస్వార్థంతో పనిచేస్తున్న ప్రిన్సిపాల్ సేవలు ఇతరులకు ఆదర్శమన్నారు.అంకితభావంతో పనిచేస్తున్న అధ్యాపకుల కృషి ఎనలేనిదన్నారు. విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న బెల్లంపల్లి సిఓఈ ఇక్కడి ప్రజలకు దేశ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు తెస్తూ తమదైన ముద్ర వేసుకునేలా పిల్లలను తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు. గొప్ప ఫలితాలను సాధిస్తున్న బెల్లంపల్లి సిఓఈ ని స్థానిక ఎమ్మెల్యే సహకారంతో మరిన్ని సౌకర్యాలను కల్పించి అభివృద్ధిచేస్తామన్నారు. కార్యక్రమంలో సిఓఈ పేరెంట్స్ కమిటీ గౌరవాధ్యక్షులు దాగం తిరుపతి,అధ్యక్ష కార్యదర్శులు పుదారి నగేష్ గౌడ్,దాగం మహేష్,నాయకులు కారుకూరి రామచందర్, బత్తుల రవి,ఇప్ప రవి తదితరులు పాల్గొన్నారు.

## మోడీ ప్రమాణ స్వీకారం సందర్భంగా రామకృష్ణాపూర్.బిజెపిలోసంబరాలు




ప్రజా గొంతుక న్యూస్ :

మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పట్టణంలో. బీజేపీ మూడవసారి కేంద్రంలో అధికారం చేపట్టి భారత ప్రధానిగా నరేంద్ర మోడీ ప్రమాణ స్వీకారం ఉత్సవ సందర్భంగా రామకృష్ణాపూర్ పట్టణ లో. టపాసులు కాల్చి ప్రధాన వీధుల్లో విజయోత్సవ ర్యాలీ చేసినారు.పట్టణ.అధ్యక్షులు వేముల అశోక్ మాట్లాడుతూ కాంగ్రెస్.కు. కేవలం 99 సీట్లు మాత్రమే సాధించింది బిజెపి దాని మిత్రపక్షాల కూటమి ఎన్ డి ఏ 292 సీట్లు తో సంపూర్ణ మెజార్టీ సాధించిందని బిజెపి సొంతంగా 240 సీట్లు పార్లమెంటులో అత్యధిక సీట్లు లార్జెస్ట్ పార్టీగా ఉందని మూడోసారి దేశానికి ప్రధానిగా నరేంద్ర మోడీ రావడం దేశ అభివృద్ధికి మరింత దోహదపడుతుందని ఆనందం వ్యక్తపరిచినారు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఆర్ముల్లా.పోచం కట్ట ఈశ్వర చారి మాసు సత్యనారాయణ బంగారు వేణుగోపాల్ ఠాగూర్ దన్ సింగ్ కలందర్ రెడ్డి ముద్దసాని శ్రీనివాస్ ఓరుగంటి సాయి కృష్ణ వైద్య శ్రీనివాస్ ముత్యాల ఎల్లేష్ సంతోష్ రామ్ మామిడాల రాజయ్య దేవేందర్ నరసన్న రంజిత్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# భారత ప్రధానిగా మూడోసారి నరేంద్ర మోడీ

**బిజెపి జమ్మికుంట పట్టణం శాఖ ఆధ్వర్యంలో**
**గాంధీ చౌరస్తా దగ్గర టపాకాయలు పేల్చి స్వీట్లు పంపిణీ చేయడం జరిగినది**

ప్రజాగొంతుక న్యూస్/జమ్మికుంట టౌన్

%చీణాా% పక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నికై దేశ ప్రజల ఆశీస్సులతో ముచ్చటగా మూడోసారి దేశ ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నరేంద్ర మోడీ కి భారతీయ జనతా పార్టీ మరియు జమ్మికుంట పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్ మరియు మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా జమ్మికుంట పట్టణ గాంధీ చౌరస్తా లో టపాసులు పేల్చి స్వీట్లు పంచి సంబరాలు చేశారు ఈ సందర్భంగా వారు జమ్మికుంట పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్ మరియు మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ గత 10 సంవత్సరాల కాలంలో పేద మరియు మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చారు ఆ సంక్షేమ పథకాల ఫలాలతో సంతృప్తి చెందిన ప్రజలు పెద్ద ఎత్తున పరోక్షంగా ఓట్లు వేసి మూడోసారి ప్రధానిగా నిలబెట్టారు అదేవిధంగా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో బండి సంజయ్ సామాన్య



కార్యకర్త స్థాయి నుంచి బ్యాంకు డైరెక్టర్ గా కార్పొరేటర్ గా కరీంనగర్ పార్లమెంటు సభ్యులుగా బాజాప రాష్ట్ర అధ్యక్షులుగా జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికై ఈసారి జరిగిన లోక్ సభ ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంటు నుండి భారీ మెజార్టీతో రెండు లక్షల 21వై చిల్లర ఓట్లతో గెలుపొంది మొదటిసారిగా కేంద్ర మంత్రిగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో బిజెపి జమ్మికుంట పట్టణ నాయకులు జిల్లా నాయకులు వివిధ మోర్చా అధ్యక్షులు బూత్ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం చేపట్టిన అంగన్వాడీలు



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా :

మంచిర్యాల జిల్లాలోని రామకృష్ణాపూర్ ఐసిడిఎస్ వారి ఆధ్వర్యంలో అంగన్వాడి సెంటర్ వన్ లో బడిబాట కార్యక్రమం చేపట్టడం జరిగింది ఐదు సంవత్సరాల లోపు ఉన్న పిల్లలందరినీ కూడా అంగన్వాడి బడికి పంపించాలి అని ఇంటింటికి తిరుగుతూ కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో మేల్ అసిస్టెంట్ శ్రీధర్,ఏఎన్ఎం మంగ,ఆశ వర్కర్లు జ్యోతి,సరస్వతి అంగన్వాడీ టీచర్ విక్టోరియా , ఆయా తిరుపతమ్మ, మరియు కాలనీవాసులు పాల్గొన్నారు

## ఇంటర్ మీడియట్ అధికారులపై ప్రజావాణి లో ఫిర్యాదు



**-బంజార గిరిజన విద్యార్థి రాష్ట్ర అధ్యక్షులు శివ నాయక్**

ప్రజా గొంతుక వనపర్తి జిల్లా

వనపర్తి జిల్లా విద్యాశాఖ మరియు జిల్లా ఇంటర్ మీడియట్ అధికారులపై ప్రజావాణి లో ఫిర్యాదు చేసిన బంజార గిరిజన విద్యార్థి రాష్ట్ర అధ్యక్షులు శివ నాయక్

సోమవారం రోజు నిర్వహించిన జిల్లా కలెక్టర్ కార్యాలయ%శీ% లో నిర్వహించిన ప్రజావాణి లో జిల్లా లో విద్యాశాఖ వైఫల్యం పై కలెక్టర్ తేజస్ నందలాల్ మరియు రాష్ట్ర ప్లాని%శీ%గ్ బోర్డు చైర్మన్ చిన్నారెడ్డి కి వనపర్తి జిల్లా లో విద్యాశాఖ అధికారులు నిద్రావస్థలో ఉన్నారని జరుతున్న అన్యాయాల గురించి సామాజిక మాధ్యమాలో ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ప్రయోజనం లేదని ప్రజావాణి లో ఫిర్యాదు చేశారు.కొత్తకోట మండల పరిధి లో ఉన్న ఓ ప్రైవేట్ కాలేజీకి 50 అడుగుల దూరం లో పెట్రోల్ బ%శీ%క్ 20 అడుగుల దూరం లో ఉన్న వైన్ షాప్ ఉన్న పాఠశాలకు అనుమతి ఇచ్చిన జిల్లా విద్యాశాఖ ఈ పాఠశాల గుర్తింపు వెంటనే రద్దు చెయ్యాలని కోరారు

## చిన్నారులను ఆశీర్వదించిన ఏకే ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్టెబోయిన అనిల్ కుమార్



ప్రజా గొంతుక ప్రతినిధి// షేక్ షాకీర్
//నల్గొండ జిల్లా //నాగార్జునసాగర్ నియోజకవర్గం//

నల్లగొండ జిల్లా నిడమనూరు మండలం నిడమనూరులో శ్రీ బాలాజీ ఫంక్షన్ హాల్ నందు చిన్నారులను ఆశీర్వదించిన ఏకే ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్టెబోయిన అనిల్ కుమార్ అనుముల మండలం చల్మారెడ్డిగూడెం గ్రామ వాస్తవ్యులు రావుల రాంబాబు యాదవ్ - కృష్ణవేణి కూతుర్లు పూజిత సాహితీల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవానికి హాజరయ్యి చిన్నారులను ఆశీర్వదించిన ఏకే ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్టెబోయిన అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## దొంగతనాలు,గంజాయి సరఫరా చేసే వారిపట్ల కఠినంగా వ్యవహరించండి



**దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్**

ప్రజా గొంతుక జూన్ 10 ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

నేడు దేవరకొండ పట్టణంలోని తన నివాసంలో పోలీస్ అధికారులతో సమీక్షించి దేవరకొండ పట్టణంలో దొంగతనాలను అరికట్టుటకు మరియు యువత గంజాయి, ఇతర మత్తు మాదకద్రవ్యలపైన ఉక్కుపాదం మోపాలని సూచించారు.నేరస్తుల పట్ల కఠినంగా ఉంటూ, సాధారణ ప్రజలకి అందుబాటులో ఉండి న్యాయం జరిగేలా చూడాలి అని పోలిస్ అధికారులను ఆదేశించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.

## వలిగొండలో.తెలంగాణ ఉద్యమం అంటేనే మొగుళ్ళ శ్రీనివాస్

వలిగొండ జూన్ 10.ప్రజా గొంతుక ప్రతినిధి



ఆనాటి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొట్లాడిన ఉద్యమకారులలో వలిగొండలో తెలంగాణ ఉద్యమం అంటేనే మొగుళ్ళ శ్రీనివాస్ అంటారు అందరూ ప్రేమతో పిలిచే పేరు శీనన్న. అనే వ్యక్తి వలిగొండలో తెలంగాణ ఉద్యమాన్ని ఉగ్రంతలు. ఊగించి. ఆనాడు ఉద్యమాన్ని ఎట్టి పరిస్థితుల్లో కట్టడి చేయాలని ఉద్దేశంతో సమైక్యపాలకులు ఆదేశంతో ఆనాటి పోలీసులు విపరీతమైన లాఠీచార్జీలు అరెస్టులు బైండోవర్లు ఎన్ని చేసినా కానీ ఉద్యమాన్ని ఆపేది లేదంటూ ఉద్యమకారులను వెంటవేసుకొని ఉద్యమాన్ని నడిపించిన ఉద్యమకారుడు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చావు అంచుల దగ్గరికి పోయి వచ్చిన వ్యక్తి మొగుళ్ళ శ్రీనివాస అందులో సందేహం లేదు ఇప్పటికి ఆ కుటుంబం ఆర్థికంగా నష్టపోయి ఉంది తన రాష్ట్రం వచ్చింది అనే సంతోషం ఓవైపు ఉంటే మరోవైపు రాష్ట్ర సాధన కోసం అన్ని పనులను వదిలిపెట్టి ఉద్యమం కోసం పనిచేసే నష్టపోయిన వ్యక్తుల్లో మొదటి వ్యక్తి మొగల శ్రీనివాస్ అందులో సందేహం లేదని ఉద్యమకారులు అనుకోవడం విశేషం మరి అలాంటి ఉద్యమకారుడిని ప్రభుత్వం గుర్తించి న్యాయంచేయాలని ఉద్యమకారులు డిమాండ్ చేస్తున్నారు.

## అక్షర యోధుడికి ఘన నివాళులు

**-కొవ్వొత్తులతో నివాళులర్పించిన శాయంపేట ప్రెస్ క్లబ్ కమిటీ**

ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట 10/06

హనుమకొండ జిల్లా శాయంపేట మండల ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో రామోజీరావుకు ఘన నివాళులు అర్పించారు అక్షర యోధుడు ఈనాడు గ్రూపు సంస్థల చైర్మన్ రామోజీరావు శనివారం గుండె సంబంధిత వ్యాధితో ప్రముఖ హాస్పిటల్ లో తుది శ్వాస విడిచారు ఈ సందర్భంగా మండల ప్రెస్ క్లబ్ కమిటీ కొవ్వత్తులతో ఘన నివాళులు సమర్పించారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఉపాధ్యక్షులు కమిటీ సభ్యులు అందరూ పాల్గొన్నారు

## మరమత్తు పనులను పరిశీలించిన దేవరకొండ ఎమ్మెల్యే



ప్రజా గొంతుక జూన్ 10 ప్రతినిధి లి లిసి రం
దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ ఖిల్లా నల్గొండ

వారితో పాటు మండల ఎంపీపీ బిక్కు నాయక్,మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల పి ఏ సి ఎస్ చైర్మన్ శ్రీశైలం యాదవ్,గోవర్ధన్, మాజీ సర్పంచ్ పాప నాయక్,నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అక్షర యోధుడికి ఘన నివాళులు



-కొవ్వొత్తులతో నివాళులర్పించిన శాయంపేట ప్రెస్ క్లబ్ కమిటీ
ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట 10/06

హనుమకొండ జిల్లా శాయంపేట మండల ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో రామోజీరావుకు ఘన నివాళులు అర్పించారు అక్షర యోధుడు ఈనాడు గ్రూపు సంస్థల చైర్మన్ రామోజీరావు శనివారం గుండె సంబంధిత వ్యాధితో ప్రముఖ హాస్పిటల్ లో తుది శ్వాస విడిచారు ఈ సందర్భంగా మండల ప్రెస్ క్లబ్ కమిటీ కొవ్వత్తులతో ఘన నివాళులు సమర్పించారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఉపాధ్యక్షులు కమిటీ సభ్యులు అందరూ పాల్గొన్నారు

## విద్యార్థిని, విద్యార్థుల కు వైద్య పరీక్షలు చేయించాలి.ప్రతిక్ జైన్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వేసవి సెలవులు వినియోగించుకొని, తిరిగి వారి వారి పాఠశాలలకు చేరుకునే గిరిజన విద్యార్థిని, విద్యార్థులు వాతావరణం మార్పు వలన అనారోగ్యానికి గురి అయ్యే అవకాశం ఉన్నందున, పిల్లల యొక్క మానసిక స్థితిగతులను సంబంధిత హెచ్ఎం, వార్డెన్ గమనించి వారికి తప్పనిసరిగా వైద్య చికిత్సలు చేయించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ అన్నారు. సోమవారం నాడు ఐటీడీఏ సమావేశం మందిరంలో గిరిజన దర్బార్ ప్రారంభానికి ముందు సంబంధిత యూనిట్ అధికారులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించిన అనంతరం,వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుండి గిరిజన దర్బార్ లో వివిధ సమస్యల గురించి అర్జీలు సమర్పించడానికి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజనులకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఆర్సిఓ గురుకులం వెంకటేశ్వర రాజు, ఏ డీ ఎం హెచ్ ఓ భాస్కర్, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ శ్రీనివాస్, ఏపీవో పవర్ మునీర్ పాషా, డిఎస్ఓ ప్రభాకర్ రావు ,మేనేజర్ ఆదినారాయణ ,ఎస్ డి సి వెంకటేశ్వర్లు ,వివిధ విభాగాలకు చెందిన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:



పట్టణానికి చెందిన రోండ్ల జగదీష్ రెడ్డి గారి తృతీయ వర్ధంతి సందర్భంగా అన్నయ్య వదిన రోండ్ల జగన్మోహన్ రెడ్డి-రేణుక,అక్క బావ మోతే రేణుక దేవి కృష్ణారెడ్డి జనగామ పట్టణంలోని స్థానిక రైల్వే స్టేషన్ వద్ద మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమాన్ని ముందుండి నడిపించిన నమిలే శంకర్ ని జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ అభినందించారు.అనంతరం వారు మాట్లాడుతూ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో నమిలే శంకర్ సందర్భం వచ్చినప్పుడు మహా అన్నదాన కార్యక్రమాల్లో భాగస్వాములతో నిలువ నీడలేని నిరాశ్రయులకు అండగా నిలబడుతున్నారని కొనియాడారు.ప్రతి ఒక్కరు సందర్భం ఏదైనా కానీ అనాధలకు ఆకలి తీర్చి భారత దేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణ లక్ష్యంగా ప్రజలు యువత భాగస్వాములు కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ సేవా కార్యక్రమంలో నమిలే శంకర్,చాట్ల సుధాకర్,సుంకరి శేఖర్,కోయ్యాడ రవి,బింగి నరసింహులు,బొట్ల సుధాకర్,తదితరులు పాల్గొన్నారు.

### ఎక్స్పైరీ డేట్ అయిపోయిన కోడిగుడ్లు,

# కురుకురేలు తిని రెండున్నర సంవత్సరాల బాలిక అస్వస్థ.





## -అంగన్వాడి కేంద్రాలలో ఘటన
## ఎక్స్పైరీ తేదీ అయినా కురుకురే బ్యాగులు

ప్రజా గొంతుక న్యూస్//నర్మెట

జనగామ జిల్లా నర్మెట మండలం మల్కపేట గ్రామంలో అంగన్వాడి కేంద్రాలలో ఎక్స్పైరీ అయిన కోడిగుడ్లు, కురుకురే తిని రెండున్నర సంవత్సరాల బాలిక అస్వస్థకు గురైన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మల్కపేట గ్రామానికి చెందిన బానోత్ అశోక్ కూతురు ఆధ్యా శ్రీ రోజూ మాదిరిగా అంగన్వాడీ కేంద్రానికి వెళ్లగా అక్కడ ఉడకబెట్టిన గుడ్డు మరియు కురుకురేలు తినే వాంతులు చేసుకున్నట్లు తండ్రి అశోక్ తెలిపారు. వారు హాస్పిటల్ కి వెళ్లి చెక్ అప్ చేయించుకోగా ఫుడ్ పాయిజన్ అయిందని డాక్టర్ గారు చెప్పారు అన్నారు. ఈ క్రమంలో అంగన్వాడీ కేంద్రానికి వెళ్లి గుడ్లను పగలగొట్టి చూడగా అవి కుళ్లిపోయిన దుర్గంధమైన వాసన రావడం, మరియు ఎక్స్పైరీ డేట్ అయిపోయిన కురుకురేలు అభం శుభం తెలియని పిల్లలకు తినిపించడంపై తల్లిదండ్రులు ఆగ్రహ వ్యక్తం చేశారు. ఈ ఘటనపై సోమవారం సూపర్వైజర్ సుమతి , సిడిపి రమాదేవి అంగన్వాడి కేంద్రాల్లో సందర్శించి కుళ్ళిన కోడిగుడ్లను ఎక్స్పైరీ అయిన కురుకురే బస్తాలను గుర్తించి అంగన్వాడీ టీచర్ కే. సరస్వతి, ఎం. నీరజ మరియు ఆయా కే. రేణుకలపై మెమోలు జారీ చేస్తామని అన్నారు.

# చెరువులను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది





## -ఎమ్మెల్యే కేపీ.వివేకానంద.

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి శ్రీరామ కుంట చెరువును సోమవారం అధికారులతో కలిసి ఎమ్మెల్యే కేపీ. వివేకానంద పరిశీలించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద మాట్లాడుతూ మనిషి ప్రకృతితో మమేకమై జీవించినప్పుడే మనుగడ సాధ్యమని భూమిలో నీటి నిల్వలు పడిపోకుండా ఉండాలంటే చెరువులను పరిరక్షించాల్సిన బాధ్యత ఇటు ప్రజా ప్రతినిధులతోపాటు అధికారులు ప్రజలపై ఉందన్నారు. గతంలో నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని బండారి లేఔట్ అంటే ముంపుకు గురయ్యే ప్రాంతంగా ముద్రపడిందని కానీ గత పదేళ్ల కాలంలో ఎంతో ప్రణాళిక బద్ధంగా పనిచేస్తూ వరద ముంపును తొలగించడంతో నేడు ఇక్కడి ప్రజలంతా సంతోషంగా ఉన్నారని ప్రజలు సంతోషంగా ఉన్నప్పుడే ప్రజా ప్రతినిధులుగా మేము సంతోషంగా ఉంటామన్నారు. ఇరిగేషన్ శాఖ, మున్సిపల్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి తుర్క చెరువు, జంగారి కుంట, శ్రీరామ కుంట, ఎల్లం బాయి కుంటలకు సరిహద్దులను నిర్ణయించి చెరువు ఆక్రమణకు గురికాకుండా ఫెన్సింగ్ ను ఏర్పాటు చేయాలన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తే రానున్న రోజుల్లో మరిన్ని నిధులతో చెరువులను ఆహ్లాదభరితంగా తయారుచేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నారు.

ఈ కార్యక్రమంలో బాచుపల్లి ఎమ్మార్వో పూల్ సింగ్, మున్సిపల్ కమిషనర్ పి.రామకృష్ణారావు,

డిఈలు దాసయ్య, శ్రీనివాస్, ఏఈఈ లక్ష్మీనారాయణ, కార్పొరేటర్లు జ్యోతి నరసింహారెడ్డి, ప్రణయ ధనరాజ్ యాదవ్, కో ఆప్షన్ సభ్యులు ఏనుగుల అభిషేక్ రెడ్డి, బండారి లేఔట్ అధ్యక్షులు నరసింహారెడ్డి, స్థానిక నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వానాకాలం రైతు బంధు తక్షణమే రైతుల ఖాతాలలో జామచేయాలి

ప్రజా గొంతుక జూన్ 10 ప్రతినిధి సి రందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

-వానాకాలం వచ్చింది, కానీ రైతులకు పంట పెట్టుబడి సహాయం గురించి కాంగ్రెస్ నోరు మెదపడం లేదు.
-బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వాన చినుకు పడితే రైతు బంధు పైసలు పడేవి.
-ప్రభుత్వం రైతు భరోసా డబ్బులు వెంటనే విడుదల చేయాలి
-షరతులు లేకుండా ఎకరాకు రూ. 7500 ఇవ్వాలి.
-ప్రసంగాల్లో, మ్యానిఫెస్టోలో పంట కాలానికి ముందే ప్రతి ఎకరాకు ఇస్తామని చెప్పి చెప్పారు.-ఇప్పుడు రైతులను మోసం చేయడం సరికాదు.
-పంట ప్రారంభం అయ్యింది. విత్తనాలు వేస్తున్నారు. రైతు భరోసా వేయడం లేదు.
-కెసిఅర్ బస్సు వేసుకొని అడిగితే రైతు బంధు కొందరికి వేశారు.
-ప్రజా సమస్యల మీద, రైతు సమస్యల మీద దృష్టి సారించాలి.
-కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయాన్ని చిన్న చూపు చూస్తున్నది.
-ఎరువులు కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి.
-కాంగ్రెస్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి
రైతులను దగా చేయడం మంచిది కాదు
-బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



వానాకాలం రైతు బంధు తక్షణమే రైతుల ఖాతాలలో జామచేయాలి అని ప్రభుత్వాన్ని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ.......వానాకాలం వచ్చింది, కానీ రైతులకు పంట పెట్టుబడి సహాయం గురించి కాంగ్రెస్ నోరు మెదపడం లేదు అని ఆయన అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వాన చినుకు పడితే రైతు బంధు పైసలు పడేవి అని ఆయన తెలిపారు.ప్రభుత్వం రైతు భరోసా డబ్బులు వెంటనే విడుదల చేయాలి అని కోరారు.షరతులు లేకుండా ఎకరాకు రూ. 7500 ఇవ్వాలి అని డిమాండ్ చేశారు.ప్రసంగాల్లో, మ్యానిఫెస్టోలో పంట కాలానికి ముందే ప్రతి ఎకరాకు ఇస్తామని చెప్పారు అని ఆయన అన్నారు.ఇప్పుడు రైతులను మోసం చేయడం సరికాదు అని అన్నారు.పంట ప్రారంభం అయ్యింది. విత్తనాలు వేస్తున్నారు. రైతు భరోసా వేయడం లేదు అని తెలిపారు.కెసిఅర్ బస్సు వేసుకొని అడిగితే రైతు బంధు కొందరికి వేశారు అని ఆయన గుర్తు చేశారు.ప్రజా సమస్యల మీద, రైతు సమస్యల మీద దృష్టి సారించాలి ఆయన ప్రభుత్వానికి సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయాన్ని చిన్న చూపు చూస్తున్నది అని ఆయన తెలిపారు.ఎరువులు కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి అని కోరారు.కాంగ్రెస్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి
రైతులను దగా చేయడం మంచిది కాదు అని ఆయన తెలిపారు.

# పెండింగ్ లో ఉన్న రైతుల భూ సమస్యలు పరిష్కరించాలి

– సిపిఎం మండల కార్యదర్శి సాదం రమేష్ పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలి

–సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు

– చిల్పూర్ తాసిల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం ధర్నా

– డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తాసిల్దార్ కు అందజేత

ప్రజా గొంతుక ప్రతినిధి/చిల్పూర్:

మండలంలో వివిధ గ్రామాల్లోని రైతులు తాసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్న పెండింగ్ భూ సమస్యలను

తక్షణమే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో బాధిత రైతులచే తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ ధర్నా కార్యక్రమానికి సిపిఎం మండల కార్యదర్శి సాధం రమేష్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు హాజరై మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి మండల తాసిల్దార్ కార్యాలయంలో రైతుల భూ సమస్యలను పరిష్కరించకుండా రైతులను ఇబ్బందులకు గురి చేయడం సరైంది కాదన్నారు.ఈ సమస్యపై తాసిల్దార్ ని ఆ పరిధిలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని ప్రశ్నిస్తే ప్రజల కోసం పనిచేసే సాదం రమేష్ పై అక్రమ కేసులు పెట్టి బెదిరింపులకు పాల్పడడం మంచిది కాదన్నారు.సిపిఎం పార్టీ అధికారులకు వ్యతిరేకం కాదన్నారు.కేసులను తక్షణమే ఉపసంహరించుకోవాలని అన్నారు. తాసిల్దార్ పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరించకుండా రైతులను చెప్పులు అరిగేటట్టు ఆఫీసుల చుట్టూ తిప్పుకుంటున్నారని విమర్శించారు.డిఎస్ పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని,రిజిస్ట్రేషన్లు చేసే సందర్భంలో సంబంధిత కుటుంబ సభ్యులకు సమాచారం చెప్పకపోవడం మూలంగా



రైతు కుటుంబాల మధ్య తగాదాలు వస్తున్నాయని అన్నారు.రైతులు తమ అవసరాల కోసం పోలియో పహాని నకలు పొజిషన్ సర్టిఫికెట్స్ కావాలని అడిగితే ఇవ్వడం లేదని అన్నారు.మండలంలో భూ సర్వేయర్ లేకపోవడంతో భూతగాథలు సత్వరం పరిష్కారం కావడం లేదని పర్మినెంట్ సర్వేయర్ పోస్టును భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.మండలంలో రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో దశలవారీగా ఉద్యమాలు కొనసాగిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి బోనగిరి కుమార్ పాల్గొని మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు,రైతులు పోల్ సంపత్,అపరాధపు రాజు,గుంటి భీమయ్య,బి.మహేష్,డి.చిన్న ఐలయ్య,నలిమెల శంకర్,వెలిశాల సమ్మయ్య,సుంక రాజు,సాదం రాజు,ఊరడి మల్లయ్య,నలిమేల రవి,గోలి రాజు,గోలి శంకర్,గట్టయ్య వీటితోపాటు వివిధ గ్రామాలకు చెందిన బాదిత రైతులు పాల్గొన్నారు.

# దూలపల్లి లో "భూమి కిచెన్స్" ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కేపీ. వివేకానంద

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ పరిధి దూలపల్లి లోని సెంట్ మార్టిన్ ఇంజనీరింగ్ కళాశాల ఎదురుగా నూతనంగా ఏర్పాటుచేసిన "భూమి కిచెన్స్" రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సోమవారం ఎమ్మెల్యే కేపీ. వివేకానంద , మల్కాజి గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ రావు, దుండిగల్ మున్సిపల్ కౌన్సిలర్ శంబిపూర్ కృష్ణ లు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద మాట్లాడుతూ వినూత్నమైన రుచిలో నాణ్యతతో కూడిన భోజనాన్ని వినియోగదారులకు అందిస్తే రెస్టారెంట్ వ్యాపారం శరవేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గంగయ్య నాయక్, కౌన్సిలర్లు చింతల లక్ష్మీ దేవేందర్, రవీందర్ యాదవ్, డప్పు కిరణ్, పాక్స్ వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి, డైరెక్టర్ మల్లేశ్ , మధు, సత్యనారాయణ, సీనియర్ నాయకులు లక్ష్మణ్ గౌడ్, బూర్గుబావి సత్యనారాయణ, మహేష్, ప్రవీణ్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ను కలిసిన దబ్బటి శేఖర్

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



వరంగల్ -ఖమ్మం - నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో విజయం సాధించిన సందర్భంగా చౌటుప్పల్ మండలంలోని నేలపట్ల గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త దబ్బటి శేఖర్ క్యూ న్యూస్ కార్యాలయంలో తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్) మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సన్మానం చేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా దబ్బటి శేఖర్ మాట్లాడుతూ పట్టభద్రుల సమస్యలపై పోరాటం చేయాలని, అండగా ఉండాలని కోరారు.

## ఎన్నికలలో చేసిన వాగ్దానాలను అమలు చేయాలి




ప్రభుత్వానికి ఎంసిపిఐ ఆధ్వర్యంలో ఎంఆర్ఓ కు మెమోరాండం

ప్రజా గొంతుక ప్రతినిధి శాయంపేట 10/06

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో ఎంసిపిఐ నాయకుల ఆధ్వర్యంలో ఎమ్మార్వోకు మెమోరాండం ఇచ్చారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను 10 సంవత్సరాలలో ఏ ఒక్కటి అమలు చేయలేదు ఇప్పుడు గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు చెప్పినటువంటి ప్రతి ఒక్క హామీని నెరవేర్చాలని తెలియజేశారు తెలంగాణ రాష్ట్రం విద్యార్థి సంఘాలు ఉద్యమకారులు ప్రజా సంఘాలు కార్మిక సంఘాలు అందరూ కలిసికట్టుగా పోరాటం చేసినటువంటి తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చినటువంటి వాగ్దానాలను నిలబెట్టుకోవాలి విద్యా వైద్య గృహ నిర్మాణం పథకాలను అందించే ప్రక్రియ మొదలు పెట్టాలని ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఎండి ఉస్మాన్, తిరుపతి ,భద్రయ్య మండల కమిటీ సభ్యులు సదానందం ,శంకర్ ,సునీల్ తదితరులు పాల్గొన్నారు

## వలిగొండలో పోలీసులు వాహనాలు తనిఖీలు

## ఎస్సై డి మహేందర్

వలిగొండ జూన్ 10 ప్రజా గొంతుక ప్రతినిధి



వలిగొండ మండల కేంద్రంలో సోమవారం వలిగొండ ఎస్సై డి మహేందర్ వాహన తనిఖీలు చేపట్టారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వాహనదారులు బండి పేపర్స్ హెల్మెట్ లైసెన్స్ సరైన పత్రాలు చూయించాలని ఏ ఒక్కటి వాహనదారుల దగ్గర లేకపోయినా చట్టరీత్యా చర్య తీసుకోబడుతుందని ఆయన అన్నారు ఆయన వెంట పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## ఢిల్లీలో రెండోసారి పార్లమెంట్లో ఎన్నికలు అడుగు పెడుతున్న



కిషన్ రెడ్డి బండి సంజయ్ మర్యాదపూర్వకంగా కలిసిన గోదావరి అంజిరెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ జూన్ 10


ఢిల్లీలో తెలంగాణ రాష్ట్రం నుంచి రెండోసారి పార్లమెంట్లో అడుగు పెడుతున్న కిషన్ రెడ్డి మరియు బండి సంజయ్మర్యాదపూర్వకంగా కలిసి పూల గుచ్చలు అందించిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ అంజి రెడ్డి మరియు సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి ఈ కార్యక్రమంలో భాగంగా మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్ రావు ను మరియు ఈటెల రాజేందర్ అన్నను మరియు కొండా విశ్వేశ్వర్ రెడ్డిని కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి

## ఎందరో పాణాలు కాపాడిన కొత్వాల్ ఆనంద్ కృష్ణారెడ్డి జన్మదిన శుభాకాంక్షలు

ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ జూన్ 10

జీవితంలో అలుపెరుగని ఆటుపోట్లు ఊహించని అవమానాలు నీకు,ప్రజల పక్షాన యుద్ధం చేయడంలో వెనక్కి తగ్గని యుద్ధ విరుడవి నువ్వు,
ఎందరికోఆదర్శమయ్యావు, మరెందర్నో ఆదుకున్నావు,ఎన్నో ప్రాణాలు కాపాడినా ప్రాణ దాతవి నువ్వు,ఒక విజన్ ఉన్న నాయకుడువి నువ్వు,

సాక్షాత్తు కనిపించే దేవుడవయ్యా నువ్వు,పేద ప్రజల కోసమే నీజన్మ అంకితం,బడుగు బలహీన వర్గాలు ఆశాజ్యోతివి నువ్వు,పేద ప్రజల ఆశీస్సులతో నిండు నూరేళ్లు జీవించాలని కోరుకుంటూ



## నిత్య చైతన్య స్ఫూర్తి ప్రదాతలు కళాకారులు











నంది అవార్డు అందుకున్న శ్రీవాణి సంస్కృత సంస్థ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి

ప్రజా గొంతుక /షాద్ నగర్

సమాజంలో జరుగుతున్న అనేక వాస్తవాలను ప్రజలకు కళ్లకు కట్టినట్లు చూపుతూ నిత్య చైతన్య స్ఫూర్తి ప్రదాతలుగా నిలుస్తున్నారని, అలాంటి కళాకారును అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన కళాకారులను ప్రోత్సహించేందుకు హైదరాబాద్ రవీంద్రభారతిలో నంది అవార్డును వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నంది అవార్డును శ్రీవాణి సంస్కృతిక సంస్థ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి దంపతులకు అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.... కళాకారుల ప్రతిభను ప్రోత్సహించేందుకు ఈ అవార్డులను అందజేస్తున్నట్లు ప్రకటించారు. ప్రాచిన కాలంలో సంస్కృతి కళాకారుల రంగంతో తమ ప్రతిభతో సమాజంలో చైతన్య స్ఫూర్తి, విజ్ఞానం పెంపొందించడంలో కళాకారుల పాత్ర కీలకం. మరుగున పడుతున్న కళలకు ప్రాణం పోసే విధంగా శ్రీ వాణి సంస్కృతి సంస్థ అధ్యక్షుల ప్రదర్శనలు అద్భుతంగా ఆకట్టుకుంటున్నాయని అలాంటి వారికి సమాజంలో అభినందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ను కలిసిన దబ్బటి శేఖర్



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

వరంగల్ -ఖమ్మం - నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో విజయం సాధించిన సందర్భంగా చౌటుప్పల్ మండలంలోని నేలపట్ల గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త దబ్బటి శేఖర్ క్యూ న్యూస్ కార్యాలయంలో తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్) మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సన్మానం చేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా దబ్బటి శేఖర్ మాట్లాడుతూ పట్టభద్రుల సమస్యలపై పోరాటం చేయాలని, అండగా ఉండాలని కోరారు.

## భవిష్యత్ లోతెలంగాణా లో బీజేపీ అధికారంలోకి వస్తుంది

**బీజేపీ ఓబీసీ మోర్చా సోషల్ మీడియా స్టేట్ కన్వీనర్ సారా కుమార్ గౌడ్**

**ముచ్చటగా మూడోసారి భారతదేశ ప్రధానిగా నరేంద్ర మోదీగారికి శుభాకాంక్షలు**

**రెండవసారి కేంద్రమంత్రిగా ఎన్నికైన కిషన్ రెడ్డి, బండి సంజయ్లుకు శుభాకాంక్షలు తెలిపిన, సార కుమార్ గౌడ్**

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



నరేంద్ర మోడీ,మూడవ సారి ప్రధాన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ..
కేంద్రమంత్రివర్గంలో సికింద్రాబాద్ ఎంపీ కిషన్ రెడ్డి,కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ ఎన్నికయ్యారు. సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డిని, బండి సంజయ్, కేంద్ర మంత్రులుగా ప్రదోన్నతి పొందిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన సారా కుమార్ గౌడ్ అదేవిదంగా ఆంధ్రప్రదేశ్ నుండి కేంద్ర మంత్రి గా ఎన్నికైన శ్రీనివాస శర్మలకు శుభాకాంక్షలు తెలిపిన సారా కుమార్ గౌడ్,.ఈ సందర్బంగా భవిష్యత్ లో తెలంగాణాలో బీజేపీ బలపడుతుందని, అధికారంలోకి వస్తుందని సారా కుమార్ ఆశాభావం వ్యక్తం చేసారు.అదేవిదంగా రాబోయే ఇదేళ్లలో బీజేపీ హయాంలో తెలంగాణా లో మరింత అభివృద్ధి జరగబోతుందని,వికసిత్ భారత్ లక్ష్యంగా మోడీ పాలన కొనసాగుతుందని అన్నారు.

## పాఠశాల భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేసిన గూడెం మహిపాల్ రెడ్డి





ప్రజా గొంతుతో ప్రతినిధి వినోద్ కుమార్ జూన్ 10

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు మండలం ముత్తంగి గ్రామ పరిధిలోని డిఎన్ కాలనీలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి హాజరైన ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జెడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, వైస్ ఎంపీపీ స్వప్న శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి శ్రీకాంత్ గౌడ్, మాజీ సర్పంచ్ ఉపేందర్, సీనియర్ నాయకుల కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు.

## లక్ష్మీ లేడీస్ ఎంపోరియం ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల పట్టణ కేంద్రంలోని తంగడపల్లి రోడ్డు

కిమ్స్ హాస్పిటల్ పక్కన చిలువేరు శ్రీశైలం నూతనంగా లక్ష్మీ లేడీస్ ఎంపోరియం ఏర్పాటు చేయడం జరిగినది. ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గొని వారి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కానుగుల వెంకటయ్య దంపతులు పాల్గొన్నారు.

## జమ్మికుంట లో ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



ప్రజాగొంతుక న్యూస్/జమ్మికుంట టౌన్:

మానకొండూరు శాసన సభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ పుట్టిన రోజు సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ సజ్జద్ ఆద్వర్యంలో జమ్మికుంట గాంధీ చౌరస్తా వద్ద ఘనంగా కేక్ కట్ చేసి స్వీట్ల , అరటి పండ్లు పంపిణీ చేయడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా టీపిసిసి సభ్యులు పత్తి కృష్ణ రెడ్డి, జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంకరి రమేష్, మాజీ కౌన్సిలర్ దొడ్డే సదానందం, మహమ్మద్ రంజాన్ , వంగ రామకృష్ణ , దొడ్డే నవీన్, కొలుగురి శ్రీనివాస్, యెట్లా అశోక్, పార్లపల్లి నాగరాజు , జునూతుల మారుతి రెడ్డి , మైస సురేష్, రోమాల రాజు, జావిద్ , పాతకల అనిల్ , ఎన్ ఎస్ యు ఐ జమ్మికుంట మండల అధ్యక్షుడు వాసాల సుధీర్ , యూత్ కాంగ్రెస్ నాయకులు జగన్ , అరుణ్ , సుధాకర్ , రాజు , సల్లు బాబా , ఫాయాజ్ , అనిల్ వైట్ , పుల్ల రవి , అంబాల రాజు , పథకాల సాయి కిరణ్ ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..

## క్రమశిక్షణతో పాటు నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలల్లో



ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్

ఈ రోజు బడి బాటలో భాగంగా జెడ్ పి హెచ్ ఎస్ బొంపల్లి పరిధి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బొంపల్లి, పి ఎస్ బొంపల్లి పాఠశాలలో బడి బాట నిర్వహించారు ఈ కార్యక్రమంలో దోమ మండల ఎంపీడీవో పాల్గొని ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులు కల్పించడం జరిగింది కావున విద్యార్థులందరికీ ప్రభుత్వ పాఠశాలకు పంపాలన్నారు దోమ ఎం ఈ ఓ హరించంద్ర ,దోమ మండలం లో ఉన్న అన్ని ఊర్లలో ఉన్న విద్యార్థులందరు ప్రభుత్వ పాఠశాలలోనే చదవాలి ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా పాఠ్యపుస్తకాలు నోట్ బుక్కులు యూనిఫామ్ ఇవ్వడం తో పాటు మధ్యాహ్నం రుచికరమైన భోజనం వారానికి మూడు సార్లు గుడ్లు రాగి జావా తో పాటు నాణ్యమైన విద్యను ఇవ్వడం జరుగుతుంది అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా అన్ని పాఠశాలల్లో ఎలక్ట్రికల్ వర్క్, టాయిలెట్స్, మేజర్ మైనర్ రిపెట్స్ మంచి నీటి సౌకర్యం కల్పించడం జరిగింది అన్నారుఈ రోజు నుండి అన్ని పాఠశాలల్లో బుక్స్ నోట్ బుక్స్ యూనిఫామ్ కూడా ఇవ్వడం జరిగింది అన్నారు ఈ బడిబాట కార్యక్రమంలో బొంపల్లి కాంప్లెక్స్ హెచ్ఎం వెంకట్ ,బాస్పల్లి హెచ్ఎం సుహాసిని, పిఎస్ బొంపల్లి హెచ్ఎం షఫీ, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు,చెర్మాన్ లు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాలలపై పర్యవేక్షణ లోపం వలన

# ప్రైవేట్ పాఠశాలలకు పిల్లలు తరలింపు

వలిగొండ జూన్ 10 ప్రజా గొంతుక ప్రతినిధి

ప్రభుత్వ పాఠశాలల్లో పర్యవేక్షణ లోపం ఉండడం వలన

విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలకు పంపించడం జరుగుతుంది

. మరి పర్యవేక్షణ ఎందుకు చేయడం లేదనేది అధికారులు ఆలోచించాల్సిన విషయం

అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ పట్టించుకున్న దాఖలాలు లేవనేది విద్యార్థుల తల్లిదండ్రులు చెబుతున్న పట్టించుకోని అధికారులు

మరి అలాంటప్పుడు విద్యార్థులను ప్రైవేటు పాఠశాలలకు ఎందుకు పంపిస్తారనేది అధికారులు ఆలోచించాలి

కొన్ని చోట్ల సమయపాలన పాటించకపోవడం వారానికి రెండు మూడు రోజులు సెలవులు పెట్టడం డుమ్మాలు కొట్టడం అవసరమైతే మధ్యాహ్నం రెండు గంటల వరకే బడికి తాళాలు వేయడం ఇలాంటి పరిస్థితుల్లో విద్యార్థుల చదువు ఎలా ఉంటుందో ఒకసారి పై అధికారులు ఆలోచించాల్సిన విషయం

కనీసం విద్యార్థుల తల్లిదండ్రులు చెప్పినా గాని వినిపించుకొని స్థితిలో ఉపాధ్యాయులు పై అధికారులు అందుకే పర్యవేక్షణ కరెక్టుగా ఉంటే ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య ఉంటుందనేది సత్యం మరి ఆలా కానప్పుడు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేటు స్కూళ్లకు ఎందుకు పంపించకూడదో అధికారులు సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది

అడ్డగోలుగా ప్రైవేట్ పాఠశాలలకు పరిమిషన్ ఇవ్వడం ఇలా పర్మిషన్లు ఇచ్చుకుంటూ పోతే ప్రభుత్వ పాఠశాలలకు ఎవరు వస్తారని ఆలోచించాలి




ఇప్పటికైనా పై అధికారులు దృష్టిలో పెట్టుకొని పర్యవేక్షణ లోపం లేకుండా చూడాల్సిన అవసరం ఉంది.

# జూన్ గుబులు...!



- ఫీజులు పెంచిన ప్రయివేటు పాఠశాలలు
- గతేడాది కంటే 20-40 శాతం అధికం
- విద్యాహక్కు చట్టానికి యథేచ్ఛగా తూట్లు
- చితికిపోతున్న మధ్య తరగతి కుటుంబాలు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- మరో రెండు రోజుల్లో బడి గంట మోగనున్నాయి. మారిన సామాజిక పరిస్థితుల్లో అప్పు చేసైనా తమ పిల్లలను పేరున్న పాఠశాలలో చదివించాలని తల్లిదండ్రులు తపనపడుతుంటారు. దీన్ని ఆసరా చేసుకుంటున్న కొన్ని ప్రయివేటు స్కూల్స్ కొత్త ప్రవేశాలు, డొనేషన్లు, నెలవారీ ఫీజులు, పుస్తకాలు, యూనిఫామ్, షూస్, బ్యాగులు, రవాణా చార్జీల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల జేబుకు చిల్లు పెడుతున్నారు. జూన్ వచ్చిందంటే చాలు అనేక ఖర్చులు తలకు మించిన భారంగా మారుతున్నాయి. ఈ భారాలతో మధ్య తరగతి కుటుంబాలు చితికిపోతున్నాయి.

**కొత్త పేర్లు.. కొత్త స్కూళ్లు..**

నాగర్ కర్నూల్ జిల్లాలో ఇంటర్నేషనల్, టెక్నో, ఈ-టెక్నో,టాలెంట్ అంటూ చివరన పేర్లు పెట్టి ఎక్కువ ఫీజులు వసూలు చేస్తున్నారు. కొన్ని పాఠశాలల్లో ఫీజులతో పాటు పాఠ్యపుస్తకాలు, నోటు బుక్స్, బ్యాగ్స్ సైతం విక్రయిస్తున్నారు. మరికొన్ని పాఠశాలలకు అనుబంధంగా బుక్ స్టాల్స్ ఏర్పాటు చేసి, అక్కడే బుక్స్ కొనేలా ఏర్పాట్లు చేస్తున్నారు. యూనిఫామ్లు, క్యారేజ్ బ్యాగ్, షూస్ వంటివి కూడా పాఠశాల వాళ్లు చెప్పిన దగ్గరే కొనుగోలు చేయాలని నిబంధనలు పెడుతున్నారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా పుస్తకాలను విక్రయించొచ్చని డీఈవో ఉత్తర్వులు ఇచ్చారు. దీన్ని ఆసరాగా చేసుకున్న కొన్ని స్కూల్స్ యథేచ్ఛగా పాఠశాలలోనే పుస్తకాల విక్రయానికి తెరలేపాయి. ఇక స్కూల్ బస్సు రవాణాకు ఫీజు అదనం.

**రకరకాల ఫీజులు..**

ప్రయివేటు పాఠశాలల్లో రకరకాల పేర్లతో ఫీజులు వసూలు చేస్తున్నారు. రిజిస్ట్రేషన్ ఫీజు రూ.5 వేల నుంచి రూ.10వేలు, అడ్మిషన్ ఫీజు రూ.5వేల నుంచి రూ.10వేలు, నర్సరీకి బుక్స్, స్టూడెంట్ కిట్ రూ.15 వేల నుంచి రూ.20వేలు వసూలు చేస్తున్నారు. ఓ సాధారణ ప్రయివేటు స్కూల్లో రెండు జతల బట్టలకు రూ.8 వేల నుంచి రూ.10వేలు, స్పోర్ట్స్ డ్రెస్ రూ.2 వేల నుంచి రూ.5 వేలు, టై, బెల్ట్, బ్యాడ్జీ కలిపి రూ.5వేలు, రెండు జతల షూస్ కలిపి రూ.1500 వరకు చెల్లించాల్సి వస్తుంది. అంతేకాదు, డీజిల్ ధరలు, బస్సుల మెయింటెనెన్సు ఖర్చులు పెరిగాయంటూ అదనంగా కిలోమీటర్లను బట్టి వసూలు చేస్తున్నారు. 5 కి.మీ పరిధిలో రూ.10 వేల నుంచి రూ.25 వేలు, 5 నుంచి 10 కి.మీ.లకు రూ.30వేలు, 10 కి.మీ కంటే ఎక్కువైతే రూ.40 వేలు వసూలు చేస్తున్నారు. పిల్లల ఫీజులకు తోడు రవాణా ఛార్జీల భారంతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.

ఒకేసారి ఫీజు మొత్తం చెల్లిస్తే 10 శాతం రాయితీ ఇస్తామని ఆఫర్లు ఇస్తున్నారు. ఇప్పటికైనా సర్కార్ స్పందించి ఈ ఫీజు దోపిడీని అరికట్టాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

20-40శాతం ఫీజు పెంపు

ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు ఏటా ఇష్టారాజ్యంగా ఫీజులు పెంచుతున్నాయి. గతేడాది కంటే ఈసారి 20-40 శాతం ఫీజులు పెంచి ముక్కుపిండి మరీ వసూలు చేస్తున్నారు. ఎన్ని కష్టాలెదురైనా సరే.. తమ పిల్లలను బాగా చదివించాలనే తల్లిదండ్రుల బలహీనతను ఆసరాగా చేసుకుని ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలలు సొమ్ము చేసుకుంటూ, జలగల్లా పీల్చిపిప్పి చేస్తున్నాయి. పిల్లలకు ఉత్తమ విద్యనందించాలనే ఆశ ఒక వైపు, అధిక ఫీజులతో మోయలేని భారం మరో వైపుతో తల్లిదండ్రులు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. దీనికి తోడు ఇంటర్నేషనల్ స్కూల్స్లో ఫీజులు హడలెత్తిస్తున్నాయి.

ఫీజుల నియంత్రణ కరువు

నాగర్ కర్నూల్ జిల్లాలో ప్లే స్కూల్స్ 100, యూపీఎస్ స్కూల్స్ 550, హై స్కూల్స్ వెయ్యి వరకు ఉన్నాయి. ఇలా మొత్తం కలిపి 800 వరకు ప్రయివేటు స్కూల్స్ ఉన్నాయి. వీటిల్లో ఫీజుల నియంత్రణ కొరవడింది. ప్రయివేటు, కార్పొరేట్, ఇంటర్నేషనల్ స్కూల్స్లో ఫీజులను నియంత్రించడానికి 2017లో ఉస్మానియా యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ తిరుపతిరావు అధ్యక్షతన అప్పటి ప్రభుత్వం ప్రత్యేక కమిటీని నియమించింది. ఏటా ఫీజులను ఎంత పెంచాలనే దానిపై ఈ కమిటీ నివేదికను సమర్పించింది. ఆ నివేదికను ఇప్పటివరకు బహిర్గతం చేయకపోవడంతో ప్రయివేటు స్కూల్స్ ఆడిందే ఆట.. పాటిందే పాట అన్న చందంగా మారింది. ప్రభుత్వం ఎన్ని జీవోలు, నిబంధనలు తీసుకొచ్చినా ప్రయోజనం లేకుండా పోతోంది. ఫీజులపై స్పష్టత లేకపోవడంతో ప్రయివేటు స్కూల్స్ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయి. ప్రభుత్వం సరైన మార్గదర్శకాలు ఇవ్వకపోవడంపై విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నేతలు మండిపడుతున్నారు.

సర్కార్ వెంటనే స్పందించాలి

ప్రయివేటు, కార్పొరేట్, ఇంటర్నేషనల్ స్కూళ్లలో ఫీజుల వసూలుపై సర్కార్లు వెంటనే స్పందించాలి. సీబీఎస్ఈ, ఐసీఎస్సీ లాంటి పేర్లతో స్కూల్స్ పెట్టి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లల తల్లిదండ్రులను పీల్చి పిప్పి చేస్తున్నారు. ప్రతీ ఏడాది 40శాతం ఫీజులు పెంచడం సరికాదు. వెంటనే ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలి. విద్యాశాఖా మంత్రి లేకపోవడంతో స్కూళ్లపై పర్యవేక్షణ కొరవడింది. ఇప్పటికైనా విద్యాశాఖ ఉన్నతాధికారులు నిబంధనలు అతిక్రమిస్తున్న స్కూళ్లపై చర్యలు తీసుకోవాలి. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సౌటా కాశీం మాదిగ

# ఘనంగా గుంటి ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు



విద్యార్థి విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్లో, పండ్లు, పంపిణీ

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉంది

రంగారెడ్డి జిల్లా నాయకులు గుంటి ప్రవీణ్ కుమార్

**రాజేంద్ర నగర్ /జూన్ 10/ప్రజా గొంతుక**

ఘనంగా కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా నాయకులు గుంటి ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు శంషాబాద్ మున్సిపల్ మరియు మండల్ పరిధిలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు.

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుంటి ప్రవీణ్ కుమార్ జన్మదిన సందర్భంగా మున్సిపల్ పరిధిలో మరియు కవ్వగూడ గ్రామంలోని చైతన్య మహిళా మండలి లో విద్యార్థి విద్యార్థులకు ఆయన పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్లో, పండ్లు, పంపిణీ చేశారు. ఆయనకు తన కార్యాలయంలో వివిధ పార్టీ నాయకులు జిల్లా నాయకులు జన్మదిన వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....



నా యొక్క జన్మదినాన్ని కవ్వగూడా గ్రామంలో చైతన్య మహిళా మండలి లో ఉన్న చిన్నారులతో విద్యార్థులతో జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని చిన్నారులు చూపించిన ప్రేమ ఆప్యాయతులను మర్చిపోలేనని వారు ఆప్యాయంగా పలకరిస్తూ నాకు అన్నయ్య జన్మదిన శుభాకాంక్షలు అని శుభాకాంక్షలు తెలిపారు వారితో గడిపిన క్షణాలు చాలా మధురనుభూతులను ఇచ్చిందని ఇందాక మంచి కార్యక్రమం చిన్నారుల మధ్య జరుపుకుంటారని ఎన్నడూ ఊహించలేదని చిన్నారులతో నా జన్మదినాన్ని జరుపుకోవడం ఆ పూర్వజన్మగా భావిస్తూ నాకు సహకరించిన మహిళా మండలి వారికి నా తోటి స్నేహితులకు కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నాను

ఈ కార్యక్రమంలో మహమ్మద్ నజీరుద్దీన్,మధుపాల్, జి పి పాల్సన్, తూర్పు సంజీవరెడ్డి, జి పవిత్ర సాగర్, జిజే సుబోత్ స్వరాజ్,జే ప్రకాష్, నేదునూరి చిరంజీవి గౌడ్, ఏర్పుల ప్రభాకర్, కాజా పాషా, నజీముద్దీన్, శ్రీనివాస్ యాదవ్, సురేష్ ముదిరాజ్, సంతోష్ కుమార్, నరసింహ, తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

### రాబోయే ఐదేళ్ళు వికసిత్

# భారత్ లక్ష్యంగా మోడీ పాలన కొనసాగుతుంది







**కేంద్ర మంత్రిగా కిషన రెడ్డి బండి సంజయ్ వారికి శుభాకాంక్షలు తెలియజేసిన-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్**

రాజేంద్ర నగర్ /జూన్ 10( ప్రజా గొంతుక )

భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో నరేంద్ర మోడీ వరుసగా మూడోసారి ప్రధాన మంత్రిగా భాధ్యతలు చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా బుక్క వేణుగోపాల్ మాట్లాడుతూ 2014, 2019 మరియు 2024 లో వరుసగా భారత ప్రధానిగా నరేంద్ర మోదీవారు ప్రమాణ స్వీకారం చేశారు, తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డి వారు రెండోసారి కేంద్రకాబినెట్ మంత్రిగా, అలాగే బండి సంజయ్ కేంద్ర మంత్రి గా ప్రమాణ స్వీకారం చేయడం జరిగినది,జమ్మూకాశ్మీర్ లో గల ప్రఖ్యాత దేవాలయమైన శ్రీ వైష్ణో దేవి అమ్మవారిని ప్రత్యేక దర్శనం చేసుకొని అమ్మవారి ప్రసాదాన్ని ఢిల్లీలో నూతనంగా కేంద్ర సహాయ శాఖ మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన బండి సంజయ్ వారికీ అందజేసి వారికీ శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్.ఒక సామాన్య కార్యకర్తకు ఇలాంటి గొప్ప అవకాశాలు దక్కడం కేవలం భారతీయ జనతా పార్టీలో మాత్రమే సాధ్యమని అన్నారు.రాబోయే ఐదేళ్ళ వికసిత్ భారత్ లక్ష్యంగా మోదీ సుపరిపాలన అందించాబోతున్నారని అన్నారు. అభివృద్ధి చెందిన భారత్ లో రైతుల అభివృద్ధి, యువత అభివృద్ధి, పేదల అభివృద్ధి, మహిళల అభివృద్ధి ఎంతో కీలకమని అన్నారు.అదేవిదంగా పేద ప్రజల ఆకాంక్షలను అనుగుణంగా మోదీ పాలన కొనసాగుతుందని, బీజేపీ హయాంలో తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు.

# జనహృదయనేత మల్లు భట్టి విక్రమార్క కి పాలాభిషేకం







ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు

తెలంగాణ తల్లి విగ్రహం వద్ద హర్షద్వానాల మధ్య భట్టి విక్రమార్క గారి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.అభివృద్ధి. సంక్షేమమే లక్ష్యంగా మధిర పట్టణ అభివృద్ధికి కృషి చేస్తున్న మధిర నియోజకవర్గం శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్, ఆర్థిక శాఖ మంత్రివర్యులు గౌరవనీయులైన మల్లు భట్టి విక్రమార్క చిత్రపటానికి మధిర మున్సిపాలిటీ కౌన్సిలర్ కోనధని కుమార్ ఆధ్వర్యంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురంశెట్టి కిషోర్ మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ గుప్తా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాలాభిషేకం నిర్వహించారు.

మధిర పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద మధిర మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు మధిర పట్టణానికి అండర్ డ్రైనేజ్ నిర్మాణం కోసం మల్లు భట్టి విక్రమార్క 128 కోట్ల రూపాయలు మంజూరు చేసిన సందర్భంగా పాలాభిషేకం చేసి స్వీట్లు పంచిపెట్టారు. భట్టి విక్రమార్కఆధ్వర్యంలో మధిర నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకు వెళుతుందని, నిరంతరం మధిర నియోజకవర్గం, పట్టణ అభివృద్ధికై అహర్నిశలు కృషి చేస్తున్న మల్లు భట్టి విక్రమార్క కి జేజేలు పలికారు. రాబోయే కాలంలో మల్లు భట్టి విక్రమార్క ద్వారా తెలంగాణ రాష్ట్రంలోనే మధిర పట్టణం మోడల్ సిటీగా అభివృద్ధి చెందుతుందని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ హెూదాలలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# గ్రామంలోకి చొరబడి గుంపులుగా దాడి చేస్తున్న కోతులు



ప్రథమ చికిత్సను అందిస్తున్న వైద్య సిబ్బంది



గుంపులు గుంపులుగా కనిపిస్తున్న కోతులు

## - పట్టింపులేని అటవీశాఖ అధికారులు
## - కోతుల నుంచి రక్షణ కల్పించాలి

ప్రజాగొంతుక,చౌడాపూర్:

వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో కోతులు గ్రామ ప్రజలను భయాందోళనలకు గురిచేస్తున్నాయి. ఏమాత్రం ఏమరపాటుగా ఉన్నా సరే.. ఇళ్లలోకి చొరబడి ఆహార పదార్థాలు, తినుబండారాలు తీసుకెళ్తున్నాయి కోతులు. ఇక ఆరుబయట ఏవైనా వస్తువులు కనిపిస్తే అంతే సంగతులు. చివరికి చెప్పులు, ఆరేసిన బట్టలను కూడా వదలడంలేదు. ఎత్తుకెళ్లి ఎక్కడెక్కడో పడేస్తున్నాయి. అడ్డుకోవడానికి ప్రయత్నించిన వారిపై దాడులకు తెగబడటానికి కూడా భయపడటం లేదు.కోతుల బెడదతో రహదారులపై నడవాలంటేనే మహిళలు, చిన్నారులు బెంబేలెత్తిపోతున్నారు. కోతులదండు వచ్చిందనే వార్త అందితే.. ఎంత ముఖ్యమైన పనులు ఉన్నా మానుకొని, కొంత మంది తలుపులు వేసుకొని మరీ ఇళ్లకే పరిమితం అవుతుండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.అడవిలో ఉండవలసిన కోతులు జనవాసాల్లోకి చేరి గుంపులు గుంపులుగా తిరుగుతూ జనాలపై దాడి చేస్తున్నాయి. కొత్తపల్లి గ్రామంలో కోతుల బెడద రోజురోజుకు పెరుగుతుంది. సోమవారం ఉదయం ఎస్సీ కాలనీలో కోతులు గుంపుగా వచ్చి ఇళ్లలో చొరబడి జోగు సాహిత్యా ను గాయపరచడంతో నవాబుపేట్ ప్రభుత ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స అందించడం జరిగింది. ఇళ్లలో నుంచి బయటికి రావాలంటే కోతుల భయంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇళ్లలోకి దూరి తినుబండారాలు,వస్తువులు ఎత్తుకెళుతున్నాయి. కూరగాయలు పండ్లు, కిరాణా షాప్ లో ఉన్న వస్తువులను చెట్లను పంట పొలాలను ధ్వంసం చేస్తున్నాయి.కోతుల భయంతో కిరాణా షాపులు వస్తువులకు రక్షణగా జాలీలను ఏర్పాటు చేసుకున్నారు.కోతుల బెడదతో పెంకుటి ఇల్లు,రేకుల ఇల్లు,బండల ఇండ్లపై కప్పులను ధ్వంసం చేస్తూ చిన్నచిన్న కుటుంబాలు కోతుల ప్రభావంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కోతుల నుంచి గ్రామస్తులను రక్షించడానికి అటవీ శాఖ అధికారులు ఇకనైనా స్పందించి కోతుల నుంచి మాకు విముక్తి కల్పించాలని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ట్రాక్టర్ ప్రమాదంలో గాయపడ్డ ఆదివాసీలు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం చర్ల మండలం చర్ల మండలం పూసుగుప్ప గ్రామపంచాయితీ వద్దిపేట సమీపంలో జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో బీజాపూర్ జిల్లా మడక గూడెం గ్రామానికి చెందిన ఆదివాసీలు ట్రాక్టర్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ఆదివారం పూసుగుప్ప గ్రామంలో జరిగిన పెండ్లికి హాజరై సోమవారం స్వగ్రామం మడకగూడెం తిరిగి వెళు తుండగా వద్దిపేట వద్ద వారు ప్రయానిస్తున్న ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడింది. గాయపడినవారిని చర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అనంతరం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## ఘనంగా వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు..



ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..

భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మామిడి వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు కేక్ కట్ చేసి శాలువా కప్పి పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు రజక సంఘం మండల నాయకుడు ఐత రాజు నాగరాజు రజక రిపోర్టర్ సైదులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## 32 మందికి కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కుల పంపిణీ. చేసిన ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి



ప్రజా గొంతుక న్యూస్ :

మంచిర్యాల జిల్లా భీమారం మండలంలో సోమవారం చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి 32 మంది లబ్ధిదారులకి చెక్కులని.అందజేసినారు అనంతరం మాట్లాడుతూ.కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు.మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంపేదలకి.రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని 10 లక్షలకు పెంచాం.ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేయనున్నామని

ఎలక్షన్ కోడ్ తో అభివృద్ధి పనులు ఆగి పోయాయి త్వరలోనే ప్రారంభిస్తున్నామని పేర్కొన్నారు ఎవరైనా నా పేరు వాడుకొని.భూ దందాలు ఇసుక దందాలు చేస్తే సహించేది లేదు అని అవి నా దృష్టికి వస్తే ఎవరినైనా వదిలేది లేదనిపోలీసులకు,రెవిన్యూ శాఖల అధికారులు పేరు చెప్పి అక్రమ దందాలు చేస్తే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు

ప్రజాపాలన వచ్చింది ప్రజల కోసం.అహంకారం తో ఉన్న జగన్,కేసీఆర్ ప్రభుత్వాలను ప్రజలు తిరస్కరించారుకేంద్రం లో బిజెపి కి కనీస మెజార్టీ ఇవ్వకుండా ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు.మిషన్ భగీరథ పథకం అట్టర్ ప్లాప్..దేశం లో నే పెద్ద స్కాం

కాళేశ్వరం లో లక్ష కోట్లు అవినీతి ఏవిధంగా అయితే మిషన్ భగీరథ లో కూడా వేల కోట్ల అవినీతి జరిగింది నియోజకవర్గంలో వేసవి లో త్రాగు నీటి ఎద్దడి తలెత్తకుండా వంద బోర్లు వేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చేసినాను వంశీని పెద్దపల్లి ఎంపీగా గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు పేర్కొన్నారు.

## విజయవంతమైన బడిబాట కార్యక్రమం







ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

బడిబాట కార్యక్రమంలో భాగంగా మధిర మండలం వంగవీడు గ్రామంలో లిఐదు సంవత్సరాలు నిండిన విద్యార్థుల ఇండ్లకు వెళ్లి విద్యార్థులను వారి తల్లిదండ్రులను కలసి ఈనెల 12వ తేదీన పాఠశాల ప్రారంభమవుతుందని అందరినీ పాఠశాలలో చేర్పించాలని. ఏడవ తరగతి పాసైన విద్యార్థులు ఏదైనా ప్రభుత్వ పాఠశాలలోనే జాయిన్ కావాలని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం బోధన జరుగుతుందని విద్యార్థులందరికీ ఉచిత పాఠ్య పుస్తకాలు ఉచిత యూనిఫార్మ్ మధ్యాహ్న భోజనం సకల సౌకర్యాలు పాఠశాలలో అందుబాటులో ఉన్నాయని తెలియజేసినారు. విద్యార్థులందరినీ వంగవీడు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించగలరని తెలియజేసినారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ సత్యనారాయణ రెడ్డి ఉపాధ్యాయులు శ్యామల రావు నరసింహారావు గుల్జార్ మేద%శీ%( అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ దర్శి శాంతకుమారి అంగన్వాడి కార్యకర్తలు మోదుగు వెంకటరమణ ఎస్ కే కాసింబి వెలుగుడి ఓ ఏ లు దర్శి పాపారావు దర్శి కస్తూరి విద్యార్థులు తల్లిదండ్రులు ఏ ఏ పి సి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ములుగులో ఆదివాసి రాష్ట్ర స్థాయి సమావేశానికి
# హాజరైన నాయకపోడ్ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కూన దయానందం

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు జిల్లా/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు జూన్ 10. ములుగు జిల్లా కేంద్రంలో ఆదివాసీ నాయకపోడ్ ములుగు అధ్యక్షులు కొత్త సురేందర్ గారి అద్వర్యంలో, గట్టమ్మ దేవాలయం వద్ద సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది . ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి ఆదివాసి నాయకపోడ్ సేవ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కూనా దయానందం మాట్లాడుతూ, ఆదివాసి తెగలలో నాయకపోడ్ తెగ అతి ప్రాచీనమైన తెగ , వెనుకబడిన తెగ అని అన్నారు. ఆదివాసి నాయకుడు కులస్తులకు రావల సిన లబ్ధి రావడం లేదని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నాలుగు లక్షల మంది ఆదివాసి నాయకపోడ్ కులస్తులు ఉన్నారని, వారికి ఉన్నతమైన విద్య , వైద్యం అందడం లేదని అన్నారు. ఆర్థికంలోనూ, రాజకీయాల్లో వెనుకబడి ఉన్నారని అన్నారు. ఎటునాగరం ఐటీడీఏ వెబ్సైట్లో ఆదివాసి నాయకుడు కులస్తుల పేర్లు లేవని అన్నారు. గత ప్రభుత్వంలో వెబ్సైట్లో నాయక పోడ్ కులస్తుల ఆచార సంస్కృతి, సంప్రదాయముల మా జాతులకు సంబంధించిన, పండగల విధి, విధానాలు ఉండేవని, కానీ ఈ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నాయకపోడ్ స్తుల నామకరణం తీసివే యడం దురదృష్టకరమని అన్నారు. ములుగు జిల్లా కలెక్టర్ ని కలిసిన కూడా అదేవిధంగా ఐటిడిఏ, ఎటునాగారం ఏ పి ఓ, కి దరఖాస్తులు ఇచ్చినా కూడా నేటికీ మా యొక్క సంస్కృతి సంప్రదాయాలు వెబ్సైట్లలో లేవని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి మాకు వెబ్సైట్లో పేజీ తయారు చేసి, మా యొక్క జాతి ఉనికిని కాపాడాలని కోరు కుంటున్నాము. రాష్ట్ర ప్రభు త్వానికి ఆదివాసీ నాయకుడు కార్పొరేషన్ ను, ఏర్పాటు చేసి ఐఏఎస్ అధికారిని నియ మించాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆదివాసి నాయక కులస్తుల, జనాభాను




లెక్కించి ప్రత్యేకమైన వెబ్సైట్లో ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర నాయకపోడ్ సేవా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గంజి రాజన్న, సంస్కృతి సంప్రదాయాల రాష్ట్ర అధ్యక్షుడు మిషన్ని రాజన్న, ఉద్యోగుల సంఘ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఉల్లాల మల్లేష్, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు, ఉద్యోగుల సంఘం, ములుగు జిల్లా అధ్యక్షులు కోట రామకృష్ణ, భూపాలపల్లి సేవా సంఘం జిల్లా అధ్యక్షు లు గొట్టం భూమయ్య, ములుగు జిల్లా ఉపాధ్యక్షుడు పెద్ది సతీష్ , కృష్ణ ,అంజయ్య, నరేష్ సమ్మయ్య , ఘట్టమ్మ పూజారులు కొత్త సదయ్య, కొత్త లక్ష్మయ్య, ఆకుల రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య. ఈర్ల సమ్మయ్య

ప్రజా గొంతుక న్యూస్/ కాల్వ శ్రీరాంపూర్

ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్యను అందిస్తున్నామని, తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, ఎస్సీ కాలనీ ఆంగ్ల మాధ్యమ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య అన్నారు. సోమవారం ఆయన టీచర్లు విజయలక్ష్మి, సమత, భారతిలతో కలిసి బడిబాటలో భాగంగా పిల్లల ఇండ్లను సందర్శించారు. బడీడు పిల్లల ఇండ్లకు వెళ్లి వారి తల్లిదండ్రులకు కరపత్రాలు అందజేసి, చైతన్యపరిచారు. ఎస్సీ కాలనీ ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రత్యేకతలను గురించి వారికి వివరించారు. నిర్మాణాత్మక, నాణ్యమైన ఉచిత విద్యతోపాటు ఇంగ్లీష్, తెలుగు భాషల్లో ముద్రించిన పాఠ్యపుస్తకాలు, ఇంటి వద్ద పాఠ్యపుస్తకాల్లోని అభ్యాసాలు పూర్తి చేయుటకు వర్క్ బుక్కులు, నోట్ బుక్కులు, ఇతర స్టడీ మెటీరియల్ ఏడాదికి రెండు జతల స్కూలు యూనిఫామ్స్, ఉచితంగా అందజేస్తున్నామన్నారు. పిల్లల ఆరోగ్య పరిరక్షణకు నిపుణులైన డాక్టర్ల చేత వైద్య పరీక్షలు చేయించి వారికి ఉచితంగా ట్రీట్మెంట్ చేయిస్తున్నామన్నారు. పిల్లలు వ్యాధుల బారిన పడకుండా పౌష్టికాహారంలో భాగంగా ప్రతి రోజూ ఉదయం పాఠశాల పిల్లలకు రాగులు, బెల్లం పౌడర్ కలిపి తయారు చేసిన రాగిజావ, పూరి, ఉప్మా, ఇడ్లి, వడ, అటుకుల ఫ్రై, గుడాలు, పులిహోర, కిచిడి వంటివి సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకం కింద పిల్లలకు ఉచితంగా అందిస్తున్నామన్నారు. మధ్యాహ్న భోజనంలో పప్పులు, ఆకుకూరలు, కూరగాయలు, వారానికి మూడు కోడి గుడ్లు, సన్నబియ్యంతో రుచి, శుచి కరమైన భోజనంతో పాటు మినరల్ వాటర్ సౌకర్యాన్ని అందిస్తున్నామని ఈర్ల సమ్మయ్య తల్లిదండ్రులకు వివరించారు. కోట్లాది రూపాయల ప్రజాధనంతో మన ఊరు మన బడి, అమ్మ ఆదర్శ పాఠశాల నిధులతో పాఠశాలలకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పించామని, పాఠశాలలో డిజిటల్ తరగతుల నిర్వాహణతో పాటు వాటిని అందంగా, ఆకర్షణీయంగా కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తయారు చేసినట్లు ఆయన వివరించారు. పిల్లల తల్లిదండ్రులు కష్టపడి సంపాదించిన డబ్బును వృధా చేసుకోకూడదని, తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి, ఉచిత విద్యా సౌకర్యాలను పొందాలని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ





అవార్డు గ్రహీత ఈర్ల సమ్మయ్య తల్లిదండ్రుల్ని కోరారు. కార్యక్రమంలో టీచర్లు ఎడ్ల విజయలక్ష్మి, కర్ర సమత, చెన్నూరి భారతి, పిల్లలు వారి తల్లిదండ్రులు, పలువురు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుడి మృతిపై వెంటనే విచారణ జరిపించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

కార్మికుడి కుటుంబానికి 20 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలి

జిల్లా అడిషనల్ కలెక్టర్ కి ఫిర్యాదు చేసిన దుంపల రంజిత్ కుమార్ సిఐటియు జిల్లా కార్యదర్శి.

ప్రజా గొంతుక న్యూస్ :

మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీ లో వేముల రాజయ్య కాంట్రాక్ట్ కార్మికుడు శనివారం రోజున ఉదయం విధులు నిర్వహిస్తున్న సందర్భంలో రాజయ్యకు వాంతులు, విరోచనాలు అవడంతో తోటి కార్మికులు గుర్తించి రాజయ్య పరిస్థితిపై సూపర్వైజర్ కు సమాచారం అందించారు. సూపర్వైజర్, అధికారులు చెప్పడంతో రాజయ్యను చెత్త ఎత్తే ట్రాలీలో ఎనిమిది కిలోమీటర్ల దూరంలో ఉన్న తన ఇంటికి తీసుకెళ్లి వదిలేశారు.దీంతో వారి కుటుంబ సభ్యులు 108 ద్వారా మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి రాజయ్య ను తరలించారు.అపస్మారక స్థితిలో ఉన్న రాజయ్యను డాక్టర్లు చూసారు. కాసేపయ్యాక రాజయ్య మృతి చెందాడని డాక్టర్లు నిర్ధారించి వాళ్ళ కుటుంబ సభ్యులకు చెప్పడం జరిగింది. పూర్తిగా రాజయ్య చనిపోవడానికి కారణం మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యమే అని మనకు కనిపిస్తుంది.గతంలో ఇదే మున్సిపల్ లో పనిచేసే ఇద్దరు కార్మికులు అధికారుల నిర్లక్ష్యంతో ప్రమాదానికి గురి కావడం జరిగింది. అయినా అధికారుల్లో ఎలాంటి మార్పు రాలేదు. మళ్లీ.అదే నిర్లక్ష్యంతో ఒక ప్రాణం పోయింది.ఒక కుటుంబం రోడ్డున పడింది. జిల్లా కలెక్టర్ స్పందించి కార్మికుడు మృతి పైన సమగ్ర విచారణ జరిపించి,బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలి.మృతి చెందిన కార్మికుడి కుటుంబంలో ఒకరికి పర్మినెంట్ ఉద్యోగం ఇవ్వాలి.



పనిచేసే కార్మికులకి సేఫ్టీ పరికరాలు ఇవ్వాలి. ప్రతి కార్మికుడికి ఇన్సూరెన్స్ చేయించాలి. ఇలాంటి ఘటనలు పునవృతం కాకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలి. కార్మికులను కాపాడాలి. లేకుంటే సిఐటియు ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని పేర్కొన్నారు

## విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించండి



మండల కేంద్రంలో బడిబాట కార్యక్రమం..

ప్రజాగొంతుక,చౌడాపూర్:జడ్పీటీసీ రాందాస్ నాయక్,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చౌడాపూర్ ప్రధానోపాధ్యాయులు తిమ్య నాయక్ ఆధ్వర్యంలో సోమవారం రోజున మండల కేంద్రంలో బడి బాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బడి బయట ఉన్న పిల్లలందరూ పాఠశాలలో చేరాలని,విద్యార్థులందరికి పాఠశాలలో ఉచితంగా యూనిఫార్మ్,పుస్తకాలు,సన్న బియ్యంతో వండిన ఆహారాన్ని అందిస్తామని పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి రాందాస్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిమ్యా నాయక్,మండల తహసీల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ లింగప్ప,ఎంపీపీ చైర్మన్ కొత్త అలివేలు,పాఠశాల ఉపాధ్యాయుల బృందం,విద్యార్థులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బోరు మోటార్ ను పరిశీలించిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు



ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల

కోరుట్ల మండలం సంగేమ్ గ్రామంలోని వడ్డెర కాలనీలో నీటి ఎద్దడి ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మంజూరైన నిధులతో నిర్మించిన బోరు బావి మోటారు ను సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు సోమవారం రోజున పరిశీలించారు జువ్వాడి కృష్ణారావు స్థానిక కాలనీ మహిళలతో మాట్లాడుతూ కాలనీవాసులందరూ కూడా నీటిని సక్రమంగా వినియోగించుకోవాలని కోరారు స్థానిక వడ్డెర కాలనీమహిళలు మాట్లాడుతూ తాము పడుచున్న బాధలను గుర్తించి నిదులు మంజూరు కి కృషి చేసిన జువ్వాడి కృష్ణారావుకు కృతజ్ఞతలు తెలిపారు అనంతరం గ్రామస్తులు కృష్ణారావు ను ఘనంగా సన్మానించారుఈ కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శిరాజోజి సదానంద చారి రామచంద్రావు శంకర్ గౌడ్ ముంజ రాజా గౌడ్, తీగల మహేష్ భర్త తుకారాం బల్ల కొండ నవీన్ సంపత్తి మహేష్ గొల్ల దేవయ్య రంగు శంకర్ తుదిగేని రాజేందర్ తుదిగేని అఖిల్ తదితరులు ఉన్నారు

## కింది స్థాయి నుండి నేడు కేంద్రమంత్రిగా ఎదిగిన నాయకుడు బండి సంజయ్.



బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి

ఢిల్లీలో బండి సంజయ్ కుమార్ శుభాకాంక్షలు తెలిపిన నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి

ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో:

ప్రధాని మోడీ నాయకత్వంలో వికసిత్ భారత్ లక్ష్య సాధనలో భాగస్వాములుగా కేంద్ర మంత్రి వర్గంలో సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేసిన కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ ఢిల్లీలోని తన నివాసంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,అందే బాబయ్య మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ,,,బండి సంజయ్ కుమార్ సామాన్య కార్యకర్త స్థాయి నుండి అంచెలంచెలుగా ఎదిగి,బీజేపీ పార్టీని ప్రజల దగ్గరకు చేసి,ప్రజల మన్ననలు పొంది నేడు మోడీ నాయకత్వంలో కేంద్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం ప్రతీ కార్యకర్త గర్వించదగ్గ విషయమని అన్నారు.రాబోయే రోజుల్లో బండి సంజయ్ కుమార్ నేతృత్వంలో తెలంగాణ అభివృద్ధి కావాలని,తెలంగాణాలో బీజేపీ బలపడాలని కోరారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు దేపల్లి అశోక్ గౌడ్,అముదాపురం నర్సింహా గౌడ్ ,వంశీ కృష్ణ ,చెట్ల వెంకటేష్ ,మఠం ఋషికేష్,శరత్ రెడ్డి, శంకర్ తదితరులు పాల్గొన్నారు...

## నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఏకే ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్





ప్రజా గొంతుక ప్రతినిధి// షేక్ షాకీర్ //నల్లగొండ జిల్లా//నాగార్జున సాగర్ నియోజక వర్గం//రాజవరం

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం తిరుమలగిరి సాగర్ మండలం రాజవరం గ్రామానికి చెందిన యాదవ సంఘం సీనియర్ నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు మేకల వెంకన్న యాదవ్ మనవరాలు మనవడు చి"వినీల, శివమణి ల నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్సవంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన ఏకే ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్టెబోయిన అనిల్ కుమార్

ఈ కార్యక్రమంలో గదగొని మహేష్ గౌడ్ బీసీ విద్యార్థి సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు,కొర్రపిడత సురేష్ యాదవ్, మేకల శివ యాదవ్,బీసీ విద్యార్థి సంఘం మిర్యాలగూడ నియోజక వర్గ అధ్యక్షులు,బి.సి సంఘం నాయకులు కాతోజు వినోద్ కుమార్ చారి, కంపసాటి మధు యాదవ్, శ్రీకాంత్, శరత్, నాగేందర్, కృష్ణ,మహేష్, రాజు,మన్నెం కోటి,మోకారల అనిల్, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏసిఎఫ్ ఎక్స్-రే క్యాంపు సెంటర్ కొత్తపల్లి టీబీ,

డాక్టర్ నరేష్ చంద్ర సార్ సమక్షంలో

క్షయ వ్యాధి అనుమానితులకు ఉచిత శాస్త్ర చికిత్సలు

ప్రజాగొంతుక,చౌడాపూర్:

మహబూబ్ నగర్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ క్రిష్ణ,క్షయ నివారణ అధికారి మహ్మద్ రఫీఖ్ ఆదేశానుసారం,నవాబ్ పేట వైద్య అధికారులు డాక్టర్ నరేష్ చంద్ర సమక్షంలో కొత్తపల్లి ఉప కేంద్ర పరిధిలో కొత్తపల్లి గ్రామంలో క్షయ వ్యాధి అనుమానితులను గుర్తించేటందుకు ఏ సి ఎఫ్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్యాంపులో భాగంగా 159 అనుమానితులకు ఎక్రే తీయడం మరియు



కళ్ళె(స్పుతం)పరీక్ష చేయడం జరిగింది.ఈ క్యాంపులో భాగంగా వైద్య సిబ్బంది ఎంపీహెచ్ ఇఓ రాములు,డీపి ఎంఓ శ్రీను,హెల్త్ అసిస్టెంట్ హెచ్ఎస్ శరభలింగం,ఎల్టి వినోద్,టిబి ల్యాబ్ సూపర్వైజర్ బాలరాజ్, ఎస్ టి ఎల్ ఎస్ రాజు,ఎక్స్ రే టెక్నీషియన్ కృష్ణ,

స్థానిక ఏఎన్ఎం పుష్ప,ఆశ కార్యకర్తలు కమలమ్మ, నూర్జహా,అంజమ్మ ,పార్వతమ్మ, నర్సింగమ్మ, రాజేశ్వరి,ప్రమీల,నిర్మల,అంజమ్మ భాగ్యమ్మ పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ అధ్యక్షుని జన్మదినం సందర్భంగా అన్నదానం



ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల

కోరుట్ల పట్టణ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్ర శేఖర్ జన్మదినం సందర్భంగా పట్టణ పాత్రికేయుల ఆధ్వర్యంలో కోరుట్ల సేవాదళ్ సహకారంతో పట్టణంలోని నిరుపేద చిన్నారులకు ఒకపూట భోజనం పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు గంగుల రాంగోపాల్,మహమ్మద్ సాజిద్ అలీ,సలావుద్దీన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు జానిల్,కిషన్,సేవాదళ్ అధ్యక్షులు పుప్పాల నాగరాజు,సభ్యులు మనోజ్,బన్నీ,ఆకాశ్,శ్రీజన్,చోటు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత పద్మ సమక్య కోరుట్ల నియోజకవర్గం అధ్యక్షులు గా రంగు అశోక్



ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల

చేనేత పద్మ సమక్య కోరుట్ల నియోజకవర్గం అధ్యక్షులు గా రంగు అశోక్ నేతని నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు కొండ రామ మోహన్ నేత ఉత్తర్వులు జారీ చేశారు ఇట్టి నియామక పత్రం రాష్ట్ర అధికార ప్రతినిధి రాంపెల్లి బాలరాజు నేత గారు అందజేశారు రంగు అశోక్ మాట్లాడుతూ పద్మశాలి ఐక్యత అభివృద్ధి రాజకీయ చెతన్యం కోసం అహర్నిశలు కృషి చేస్తాను అని ఆయన తెలియజేసారు. ఈ కార్యక్రమం లో కోరుట్ల నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి కంటం ఉదయ్ నేత ఇంచార్జి గజ్జెల్లి గణేష్ నేత నిజామాబాదు జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుంట సాయిరాం నేత గారు పాల్గొన్నారు

## సిఎంఆర్ ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి -ములుగు జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్



ప్రజాగొంతుక న్యూస్ /ములుగు జిల్లా/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు జూన్ 10: సిఎంఆర్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి అన్నారు.

సోమవారం కలెక్టర్ కార్యాల యంలోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో, జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి. హెచ్.మహేందర్ జి , సివిల్ సప్లై మేనేజర్ బి.రాంపతి తో కలిసి జిల్లాలోని మిల్లర్ల యజమానులతో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశం లో జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సీఎంఆర్ ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని మిల్లర్ల యజమానులకు సూచించారు.ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని,ధాన్యం కొనుగోలు,ఎగుమతులు దిగుమ తులు,సీఎంఆర్ ధాన్యం విషయంలో మిల్లర్లు నిర్లక్ష్యం వహిస్తే, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు.

## ఆర్థిక సహాయం అందజేసిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి



ప్రజా గొంతుక ప్రతినిధి// షేక్ షాకీర్//నల్లగొండ జిల్లా//నాగార్జునసాగర్ నియోజక వర్గం//

నల్గొండ జిల్లా, నాగార్జునసాగర్ నియోజకవర్గం, మాడుగుల పల్లి మండలం,గజలాపురం గ్రామవాస్తవ్యులు అయినటువంటి భట్టు దేవకమ్మని పరామర్శించి వారికి వారి కుటుంబానికి అండగా ఆర్థిక సహాయం చేసిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి వీరితో పాటు ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్,మాజీ యంపిపి,తిరుమలనాథ గుడి చైర్మన్ బుర్రి రామిరెడ్డి,ఇందిరా, లక్ష్మారెడ్డి,కున్ రెడ్డి సంతోష్ రెడ్డి,గజ్జల శివానంద రెడ్డి,గజ్జల నాగార్జున రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి మరియు గజలాపురం పెద్దలు,యువత తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులను

# క్షేత్ర స్థాయిలో పరిశీలించిన :: జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ

నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పనులను గడువులోపు పూర్తి చేయాలి.

ప్రజా గొంతుక న్యూస్ /ములుగు జిల్లా/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు జూన్ 10: అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులను జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ క్షేత్రస్థాయిలో పరిశీలించి నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలని అన్నారు.సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ తాడ్వాయి మండలం ఇందిరానగర్ , కామారం పీటీ, రెడ్డిగూడెం గ్రామాలలోని ప్రాథమిక పాఠశాలలలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్య సంవత్సరంలో తరగతులు పున ప్రారంభం అయ్యే లోపు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులను పూర్తి చేయాలని సంబంధిత గుత్తేదారులు ఆదేశించారు.విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్నా పాఠశాలలలో బడి బాట కార్యక్రమం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని విద్య శాఖ అధికా రులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని , మండల ప్రత్యేక అధికారి అలెం అప్పయ్య , సమగ్ర శిక్షణ అభి యాన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు రెండు లక్షల రుణమాఫీ అమలు చేయాలి




ప్రగతిశీల రైతు సంఘం

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:

రైతులకు రెండు లక్షల రుణమాఫీ అమలు చేయాలని ఖరీఫ్ సీజన్లో రైతులకు కావలసిన విత్తనాలు ఎరువులను పూర్తి సబ్సిడీ ధరలకే ఇవ్వాలని కల్తీ విత్తనాలు అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రగతి జిల్లా రైతు సంఘం భద్రాచలం డివిజన్ అధ్యక్షుడు సున్నం వీరభద్రం దుమ్ముగూడెం మండల తహసిల్దార్ కి సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సున్నం వీరభద్రం మాట్లాడుతూ వ్యవసాయానికి ట్రాక్టర్లు సబ్సిడీలు ఇవ్వాలని, రైతులకు బ్యాంకుల్లో కొత్త రుణాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం భద్రాచలం డివిజన్ కార్యదర్శి సాయన్న, పార్టీ మండల నాయకులు రామ్ శెట్టి, కుంజ కన్నయ్య, పునీసు లక్ష్మి, కారం శీను, ముదిరాజు రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్లోక స్కూల్ విద్యాసంస్థ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఏకే ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్

ప్రజా గొంతుక ప్రతినిధి// షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా //నాగార్జునసాగర్ నియోజకవర్గం// హాలియా మున్సిపాలిటీ//




నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం అనుముల మండలం హాలియా పట్టణంలో శ్రీ శ్లోక విద్యాసంస్థ యాజమాన్యం ఆహ్వానమేరకు ప్రారంభించిన శ్రీ శ్లోక విద్యాసంస్థ ప్రారంభోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఏకే ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్టెబోయిన అనిల్ కుమార్ ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ సాగర్ నియోజకవర్గ ప్రాంత విద్యార్థులు నాణ్యమైన విద్య కోసం సుదూర ప్రాంతలకి వెళ్ళి లక్షలు ఖర్చు పెట్టి ఆర్థిక భారానికి గురవుతున్నారు అని మన ప్రాంత ప్రజలకి అంతర్జాతీయ ప్రమాణాలతో నాణ్యమైన విద్యని గొప్ప సాంకేతికతో అందజేయాలానే దృఢ సంకల్పంతో ఉన్నత విద్యావంతుడు, విద్యారంగంలో అపారమైన అనుభవం గడించిన శ్రీ శ్లోక విద్యాసంస్థల చైర్మన్ కుకుడాల అంజనేయులుని అభినందించారు మరియు మన ప్రాంత ప్రజలందరుఈ అవకాశాన్ని ఉపయోగుంచుకొని వారి పిల్లల బంగారు భవిష్యత్తుకి బాటలు వేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కుకుడాల ఆంజనేయులు, ఓబిసి నాయకులు నామని సుధాకర్,గడ్డం రమణయ్య,టీచర్ డైరెక్టర్స్ గుజ్జరి నవీన్ , కుకుడాల సంతోష్, చెరుకు నవీన్ కుమార్, కుకుడాల నరేష్, ప్రిన్సిపల్ సిద్ధికి మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

వర్షాకాలం మూడు నెలలు అధికారులు అప్రమత్తంగా ఉండాలి.

ప్రజా గొంతుక న్యూస్ /ములుగు జిల్లా/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు జూన్ 10: ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి, త్వరితగతిన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికా రులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలు రెవిన్యూ శాఖ కు సంబంధించినవి (20), ఉద్యోగాలకు సంబంధించినవి (09), పెన్షన్ కు సంబంధించి నవి (09), ఇతర శాఖలకు సంబంధించినవి (17), మొత్తం (55) దరఖాస్తులను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి , అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ,ఆర్డీవో సత్యపాల్ రెడ్డి లతో కలిసి దరఖాస్తుల స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

వర్షాకాలం మూడు నెలలు జిల్లా అధికారులు , నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.ఆర్ అండ్ బి , ఇరిగేషన్ , పంచాయతీ రాజ్ శాఖల అధికారులు వెంటనే మరమ్మత్తు పనులను ప్రారంభించాలని , వర్షాల నేపథ్యంలో రెడ్ జోన్ లో ఉండే ప్రాంతాల పై అధికారులు అప్రమత్తంగా ఉండాలని తమ యాక్షన్ ప్లాన్ సిద్ధం



చేసుకో వాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిఆర్ డిఓ శ్రీనివాస్ కుమార్, డి ఎం అండ్ హెచ్ ఓ అప్పయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఈ డి తుల రవి, జిల్లా పశువైద్యాదికారి జె రవికుమార్, డి ఈ ఈ టీజి ఎన్పీడీసీఎల్ పి నాగేశ్వర రావు , డి ఐ ఓ ఇరిగేషన్ డి అప్పలనాయుడు, డి ఈ ఓ పాణిని, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ్ చంద్ర, మత్స్య శాఖ అధికారి శ్రీపతి,డి సి ఓ సర్దార్ సింగ్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పింగిళి రచిత రెడ్డి ఆధ్వర్యంలో 10 మంది రక్తదానం



ప్రజా గొంతుక న్యూస్, మంచిర్యాల టౌన్:

మంచిర్యాల ప్రభుత్వ హాస్పటల్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకులో పింగిలి రచిత రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం 10 మంది రక్తదానం చేశారు. వేసవి కాలం కావున రక్తము ఇవ్వడానికి ఎవరు ముందుకు రావడంలేదని తలసేమియా వ్యాధిగ్రస్తులకు రక్తము కొరత ఉందని పిల్లలు మృత్యువతో పోరాడుతున్నారని మందమరి పట్టణానికి చెందిన మాంటెసోరి స్కూల్ 2012 చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు స్పందించి తలసేమియా పేషెంట్లకు రక్తదానం చేయాలని మేమందరము ముందుకు వచ్చి రక్తదానము చేసామని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సూపర్డెంట్ హరిచంద్ర రెడ్డి హాజరై వారు మాట్లాడుతూ రక్తదాతలను అభినందించారు. అనంతరం వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు రక్తదానం చేసిన అనంతరం యువకులు ఆర్గాన్ డొనేషన్ పత్రాలను రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందూరి మహేందర్ కు అందజేశారు. హరిచంద్ర రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని స్వచ్ఛంద సేవ సంస్థలు యువకులు ముందుకు వచ్చి మీ పుట్టినరోజు సందర్భంగా పెళ్లిరోజు సందర్భంగా రక్తదానం చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చందూరి మహేందర్, తల సేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కాసర్ల రంజిత్ కుమార్, కంది సాయికుమార్, పోలు వర్షిత్, దుమ్మని శివ సాయిరాం, కొక్కెర శ్రీకాంత్, చిర్ల విక్రమ్, అనుదీప్, గిరినాల సాయికుమార్, అరిగొల్ల వెంకటేష్, సాయి బాబా,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యూత్ కాంగ్రేస్ జిల్లా అధ్యక్షుడి జన్మదిన వేడుకలు పాల్గొన్న యువ నాయకుడు ఎద్దు హరీష్



ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా యూత్ కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు,బనుక శివరాజ్ యాదవ్ జన్మదిన వేడుకల్లో, బచ్చన్నపేట మండల యువ నాయకుడు ఎద్దు హరీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాలువాలతో సత్కరించి, కేకులు కట్ చేపించి జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ , జనగామ జిల్లాలో యువనాయకత్వానికి మారుపేరు బనుక శివరాజ్ యాదవ్ అని అన్నారు. జనగామ డిసిసి జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి వెంటే నడుస్తూ యువ నాయకత్వాన్ని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న బనుక శివరాజ్ యాదవ్ కు మరోసారి జన్మదిన శుభాకాంక్షలు అని తెలియజేశారు.

## ఘనంగా కాంగ్రెస్ నాయకుడి జన్మదిన వేడుకలు



### -పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటివిద్యనాథ్

ప్రజా గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం

పడమటి కేశవాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి నరసింహా యాదవ్ జన్మదిన వేడుకలు , ఘనంగా జరిగాయి.

ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొని , శాలువలతో సత్కరించి కేకులు కట్ చేపించి జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆ దేవుని వేడుకుంటున్నట్లుగా తెలియజేశారు. ఈ సందర్భంగా జంగిటి విద్యనాథ్, ఆరుగొండ పరుశరాములు, నిమ్మ బాల్రెడ్డి, చల్ల సంతోష్ రెడ్డి ,సుందు రవి రామ్ చారి గిద్దెల కరుణాకర్ రామ నర్సింలు గణేష్ ఎర్రోళ్ల కిషన్ బాల్ నర్సు బండి అశోక్ బాబు నాగరాజు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సేవకుడి జన్మదిన వేడుకల లో పాల్గొన్న జర్నలిస్టులు




ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం

సామాజికవేత్త ,ప్రజా సేవకుడు కోడూరు శివకుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బచ్చన్నపేట ప్రెస్ క్లబ్( 272/2023) అధ్యక్షుడు జంగిలి సాయిబాబా ,చింతల మధు కృష్ణ పాల్గొని శాలువతో సత్కరించి కేక్ కట్ చేపించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆపద అంటే నేనున్నానంటూ కొన్నే గ్రామంలో ఆపద్బాంధవుడిలా ఆదుకుంటున్న కోడూరు శివకుమార్ ను అభినందించారు. ఇలాంటి సేవలు మరెన్నో చేయాలని కోరారు. అనంతరం వారికి మరోసారి శుభాకాంక్షలు తెలియజేశారు.

## దేశానికి మూడోసారి నరేంద్ర మోడీ ప్రధాని



### బచ్చన్నపేటలో సంబరాలు చేసుకున్న బీజేపీ నాయకులు బచ్చన్నపేట మండల అధ్యక్షులు చిమ్ముల నరేందర్ రెడ్డి.

ప్రజాగొంతుక ప్రతినిధి /బచ్చన్నపేట మండలం.

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల బిజెపి అధ్యక్షుడు చిలుముల నరేందర్ రెడ్డి మాట్లాడుతూ,నరేంద్ర మోది వరుసగా మూడవ సారి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేయడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు మోది నాయకత్వం లోనే దేశం అభివృద్ధి బట లో నడుస్తుంది అని అన్నారు. అలాగే బచ్చన్నపేట మండల కేంద్రము లో బిజెపి నాయకులు టపాసులు కాల్చి సంబురాలు చేసుకోవడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు పెండెం నగేష్,రాము పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ బేజాడి సిద్ధులు, మరియు బూత్ అధ్యక్షులు కక్కర్ల చంద్రం,కేసయ్య,మినయ్య బీజేవైఎం ప్రధాన కార్యదర్శి గణేష్, మరియు సీనియర్ నాయకులు సాయి తేజ,అరుణ్,కొత్త శ్రీను, తిరుపతి, నవీన్,,తదితరులు సినియార్ నాయకులూ పాల్గోన్నారు..

# పాస్ బుక్ లు ఇప్పించండి



ప్రజావాణిలో కలెక్టర్ కు దరఖాస్తు

ప్రజా గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం. జనగామ జిల్లా ,బచ్చన్నపేట మండలం,చిన్నరాంచర్ల, గ్రామానికి చెందిన రామగల్ల (గందమల్ల) విమలమ్మ, ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత 74 సం?ల నుండి పట్టా, కాస్తు కలిగి ఉండి, చిన్నరాంచర్ల గ్రామ శివారులో 5-16 గుంటల భూమిని వదిలి మేము కొన్ని సంవత్సరాల క్రితం హైదరాబాద్ కు వలస పోయినాము. అక్కడే జీవనోపాధి చేసుకుంటూ జీవించినాము. మా పట్టాదారు, భర్త రామగల్ల లక్ష్మయ్య, ఆగయ్య అనే వ్యక్తి 2006 సంవత్సరంలో మరణించినాడు. 5-16 గుంటల భూమి వేరే వ్యక్తుల పట్టా అయి ఉన్నందువల్ల దానిని పరిశీలించి మా భూమి మాకు ఇప్పించగలరని కోరాము అన్నారు. 11-03-2024 రోజున పాసుబుక్కు కొరకు ఆన్లైన్ మీసేవలో ధరఖాస్తు కూడా చేసుకున్నాము. దానికి మీసేవలో ఛాలన్ 11,800/-లు ప్రభుత్వానికి చెల్లించాము. మాకు తగిన న్యాయం చేయగలరని ప్రజావాణిలో కలెక్టర్ ని కోరడం జరిగిందని తెలియజేశారు.

# కూలోల్ల కడుపుకొట్టి కార్పొరేట్ల బొజ్జలు నింపుతారా?

-ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తే ఉద్యమం తప్పదు
- ఎన్నో పోరాటాల ఫలితమే ఆ చట్టం
-మోడీజీ..విదేశీ టూర్లు సరే.. గ్రామీణ పేదల బతుకులు చూడు
- కేరళ, తమిళనాడు తరహాలో పనిదినాలు, కూలి పెంచాల్సిందే..
-రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలి
-నిధుల పెంపుకోసం కేంద్రంతో పోరాడాలి
- అంబుడ్స్మెన్ వ్యవస్థను ఏర్పాటు చేయాలి: వ్యకాస రాష్ట్ర సదస్సులో పలువురు వక్తలు

-హైదరాబాద్

'ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలో అధికారంలోకొచ్చిన బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు కుట్రలు చేస్తోంది.ఆ విధానాన్ని విరమించుకోవాలి.ఎన్నో పోరాటాల ఫలితంగా, వామపక్షాల మద్దతుతో నాటి యూపీఏ ప్రభుత్వం మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొచ్చింది. దీంతో ఎంతో మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పేదల జీవన ప్రమాణాల్లో మార్పులొచ్చాయి. తలెత్తుకుని, ఆత్మగౌరవంతో బతుకుతున్నారు, పెత్తందార్లకు ఇది కంటగింపుగా మారింది. అయినప్పటికీ నాటి ప్రభుత్వం పదేండ్లు ఉపాధి హామీ చట్టాన్ని అప్రతిహతంగా అమలు చేసింది. కేంద్రంలో బీజేపీ అధికారం లోకొచ్చిన తర్వాత క్రమంగా ఈ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రలు సాగిస్తుంది. బడ్జెట్లో నిధులు తగ్గిస్తున్నది. చట్టాన్ని అమలు చేసేవిషయంలో నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నది. కార్పొరేట్ల ప్రయోజనాలే లక్ష్యంగా పనిచేసే బీజేపీ ప్రభుత్వం కూలీలంటే లెక్కలేకుండా వ్యవహరిస్తున్నది. పేదల పొట్టలు కొట్టి పెద్దల బొజ్జలు నింపేదుకు కుట్ర చేస్తున్నది.'అని పలువురు వక్తలు విమర్శించారు. సోమవారం హైదరాబాద్లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో 'గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలు సవాళ్లు' అనే అంశంపై ఆ సంఘం అధ్యక్షులు జి నాగయ్య, ఉపా ధ్యక్షులు బి ప్రసాద్, బి పద్మ, ఉపాధి కార్మికురాలు ఇందిర అధ్యక్ష వర్గంగా రాష్ట్ర సదస్సు నిర్వహించారు. రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, కేరళ రాజ్యసభ సభ్యుడు శివదాసన్, అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి వెంకట్ తదితరులు ప్రసంగించారు. కేరళ, తమిళనాడు తరహాలో పనిదినాలు పెంచి, కూలి పెంచాలని వారు డిమాండ్ చేశారు. దేశ ప్రధాని మోడీ విదేశీ పర్యటనలకు పెట్టే ఖర్చు..గ్రామీణ పేదల జీవన ప్రమాణాల మెరుగు దలకు పెట్టాలని సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలకు ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంబు డ్స్మెన్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

కేంద్ర వాటా కోసం పార్లమెంట్లో గళం విప్పుతార : మంత్రి సీతక్క

సదస్సులో మంత్రి సీతక్క మాట్లాడుతూ వామపక్షాల మద్దతులో ఉపాధి హామీ చట్టాన్ని నాటి యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిందని సీతక్క గుర్తు చేశారు. కార్మికులు, రైతులు, కూలీలు, పేదల బాధల్ని అర్థం చేసుకుని..ఎందరో మేధావుల కోరిక మేరకు ఈ చట్టం అమల్లోకి తెచ్చారని చెప్పారు. అది పదేండ్లపాటు అప్రతిహతంగా కొసాగిందన్నారు. కానీ.. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత క్రమంగా ఈ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు బీజేపీ కుట్రలు చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశాన్ని ఉద్ధరిస్తున్నామని చెబుతున్న ఆ ప్రభుత్వ పెద్దలు..కార్మికుల, కర్షకుల పొట్టలెందుకు కొడుతున్నారో చెప్పాలని ప్రశ్నించారు. అదానీ, అంబానీలే మనుషులా? పేదలు మనుషులుగా కనపడటం లేదా? అని నిలదీశారు. కార్పొరేట్ల ప్రయోజనాలే కర్తవ్యంగా పనిచేయటం మానుకోవాలని హితవు పలికారు. 'రాముడు గుళ్లో ఉండాలి..భక్తి గుండెల్లో ఉండాలి'అని సూచిం చారు. ప్రజల బాధలు పట్టించుకోకుండా..వ్యవసాయాన్ని, ప్రభుత్వ రంగ పరిశ్రమలను కార్పొరేట్లకు కట్టబెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అటవీ హక్కుల చట్టం, సమాచార హక్కు చట్టం, విద్యాహక్కు చట్టాన్ని ఒక్కొక్కటిగా నిర్వీర్యం చేసేందుకు కుట్రలు చేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. హక్కులుం డొద్దు..రాజ్యాంగం ఉండొద్దంటే..కుదరదని హెచ్చరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన హామీలను గ్యారంటీగా అమలు చేస్తుందని స్పష్టం చేశారు. తమ పరిధిలో ఉన్న ప్రతి అవకాశాన్ని ఉపాధి కూలీల కోసం వినియోగిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన వాటా కోసం పార్లమెం ట్లో తమ ఎంపీలు గళం విప్పుతారని చెప్పారు.

పెరిగిన ధరల కనుగుణంగా కనీస వేతనం పెంచాలి : రాజ్యసభ సభ్యులు శివ దాసన్




దేశవ్యాప్తంగా పనిచేస్తున్న గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలను పెంచాలనీ, చట్ట ప్రకారం వారం వారం వేతనాలు చెల్లించాలని రాజ్యసభ సభ్యులు శివదాసన్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అడిగిన వారికి పని ఇవ్వలేకపోతే నిరుద్యోగ భృతిని ఇవ్వాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రోజు కూలి రూ.300 ఏ రాష్ట్రంలోనూ అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పని చేసే దగ్గర ప్రమాదాలు జరిగితే ఉచిత వైద్యం అందించాలని చట్టంలో ఉన్నా అది ఎక్కడా అమలు కావటం లేదని చెప్పారు. వైద్యం కోసం ప్రయివేటు ఆస్పత్రులకు వెళితే వేలాది రూపాయలను పేదల నుంచి గుంజుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయనీ, ఉపాధి కూలి పనికి పోతే రోజు రూ. 100 కూడా రావటం లేదన్నారు. ధరలను నియంత్రించటంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.మోడీ విదేశీ పర్యటనలకు పెట్టే ఖర్చు, మంత్రుల ఖర్చులు విపరీతంగా పెరుగుతున్నాయని వివరించారు. అదే సమయంలో పేదలకోసం పెట్టే ఖర్చు తగ్గుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.

### చట్టం రక్షణ కోసం దేశవ్యాప్త ఉద్యమం : బి వెంకట్

గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నం చేస్తున్నదనీ, దీని రక్షణ కోసం దేశవ్యాప్త ఉద్యమాన్ని చేపడతామని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి వెంకట్ అన్నారు. ఉపాధి పనిలో యంత్రాలను నిషేధించాలని కోరారు. అయితే దానికి విరుద్ధంగా మెటీరియల్ కాంపోనెంట్ నిధులను 49 శాతానికి పెంచి.. ఉపాధి హామీ పనులను, నిధులను ఢిల్లీలో ఉన్న మోడీ ప్రభుత్వం కాంట్రాక్టర్లకు డైవర్ట్ చేస్తోందని వాపోయారు. కూలీలే ఉపాధి పనికి దూరంగా పోయేటట్టు కొత్త నిబంధనలను తెచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పని ప్రదేశంలో రెండు సార్లు ఫొటోలు తీయటం, ఆన్లైన్లో అప్లోడ్ చేయటం, బ్యాంక్ అకౌంట్లలో వేతనా లు వేయటం, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ ఉపాధి జాబ్ కార్డుకు అనుసంధానం చేయటం పేరు మీద పనిచేసే కూలీల సంఖ్యను కుదించే ప్రయ త్నం చేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. చేసిన పనికి నిధులివ్వకుండా కేంద్ర ప్రభుత్వం ప్రతి రాష్ట్రానికి వేల కోట్లను పెండింగ్లో పెట్టిందని చెప్పారు. ఫలితంగా ఉపాధి పనికి పోతే వేతనాలు రావనే భయం కూలీలలో పెరిగిం దన్నారు. దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరిం చారు.ఉపాధి హామీకి సంబంధించిన సమస్యలతో కూడిన తీర్మానాన్ని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు ప్రవేశపెట్టారు. వాటన్ని టినీ దరఖా స్తు రూపంలో మంత్రి సీతక్కకు రాష్ట్ర అధ్యక్షులు జి నాగయ్య తో కూడిన బృందం అందించింది. సదస్సులో వ్యకాస అఖిల భారత కమిటీ సభ్యులు మచ్చ వెంకటే శ్వర్లు, నారీ ఐలయ్య, కొండమడుగు నరసింహ, జగన్, వెంకటయ్య, సాంబశివ, ఆవుల వీరన్న, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# 'సంకీర్ణ స్ఫూర్తి సాగేనా..!'




సంపూర్ణ ఆధిపత్యం పోయి సంకీర్ణ సర్కారు ఆదివారం కొలువుదీరింది. తమ మేనిఫెస్టో విడుదల సందర్భంలో "పూర్తి మెజార్టీతో బలమైన ప్రభుత్వం అవసరం" అని మోడీ ఇచ్చిన పిలుపును ప్రజలు పట్టించుకోలేదు. " ఇస్ బార్ చార్ సౌ పార్" నినాదాన్ని తిప్పి కొట్టి "ఇస్ బార్ దోసౌ పార్" అంటూ ప్రజలు విలక్షణ తీర్పు ఇచ్చారు. తొలిసారి సంకీర్ణ సర్కారుకు సారథ్యం వహిస్తున్న మోడీ %ూ% మిత్రపక్షాలను కలుపుకొని వెళ్లడంలో ఏమేరకు సఫలీకృతం అవుతారో వేచిచూడాలి. గడిచిన రెండు దఫాలు మందబలంతో తమ మాటే శాసనంగా సభలో చర్చకు సైతం ఆస్కారం లేకుండానే బిల్లులను చట్ట రూపంలోకి తీసుకొచ్చారు. కానీ, మూడోసారి అధికారం చేపట్టిన కాషాయ పార్టీకి తమ మాట నెగ్గించుకోవడం ఈ సారి నల్లేరుపై నడకైతే కాబోదు. అంతేకాదు, లోక్‌సభలో ఎన్డీయేకు ధీటుగా 'ఇండియా' బ్లాక్ ఉండటం కూడా బీజేపీకి కొరుకుడు పడని అంశం. సంకీర్ణ ప్రభుత్వాలను ఎన్నుకోవడమే మన ప్రజల మహా పాపమైనట్టు, అది దేశాభివృద్ధికి ఆటంకమైనట్టు 'గోడీ' మీడియా కథనాలల్లుతోంది. ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ,ఆస్ట్రియా, గ్రీస్ వంటి డజన్ల కొద్ది పశ్చిమ దేశాల్లో సంకీర్ణాలే ఉన్నాయి. జపాన్, ఇండోనేషియా వంటి తూర్పు ఆసియా దేశాల్లోను సంకీర్ణ ప్రభుత్వాలే ఉన్నాయి.

సంప్రదాయానికి భిన్నంగా తక్కువ స్థానాలిచ్చిన ఉత్తరాదితో పోలిస్తే%ూ%సగానికిపైగా స్థానాలిచ్చిన తూర్పు జోన్, ఆశించినదానికి మించి ఇచ్చిన తెలుగు రాష్ట్రాలు బీజేపీకి భుజాలు కాశాయి. పశ్చిమ జోన్‌లోని మహారాష్ట్రలో ఫిరాయింపులను ప్రోత్సహించి రెండు ప్రధాన పార్టీల్లో చీలిక తెచ్చినా అక్కడ ఎన్డీయే దెబ్బతిన్నది. సగం స్థానాలు కూడా సాధించలేకపోయింది. అసెంబ్లీ ఎన్నికలు తరుముకొస్తున్న వేళ ఇది బీజేపీని వణికిస్తోంది. ఎన్సీపీ(అజిత్) పోటీచేసిన అయిదింటిలో రెండు స్థానాల్లోనే గెలవడంతో ఈ గ్రూపునకి ఒక స్వతంత్ర మంత్రిత్వ శాఖే కేటాయిస్తామన్న బీజేపీ ప్రతిపాదనను అజిత్ పవార్ తిరస్కరించి క్యాబినెట్ హోదాకై పట్టుపట్టారు. బీజేపీ వాటిని ఉడత ఊపుడుగానే చూసిందే తప్ప పట్టించుకోలేదు. ఈ పరిణామం ఆదిలోనే హంసపాదులా ఈ సంకీర్ణ సర్కారు మనుగడను ప్రశ్నార్థకం చేస్తుంది.

ఎన్డీయే కూటమిగా ఇప్పటికే 292 స్థానాలున్నా%ూ%నితీశ్ కుమార్, చంద్రబాబు వంటి ఊగిసలాట మనస్తత్వం గల భాగస్వాములున్న చోట ఏదైనా జరగొచ్చన్న భయాందోళనలు బీజేపీకి ఉండటం సహజమే. అందులోనూ నితీశ్ ఎప్పటి నుంచో కోరుకుంటున్నది ప్రధాని పదవి. దానికి నేడు ప్రత్యేక హోదా డిమాండ్ తెరపెకి తెచ్చారు. బాబు సైతం హోదా కోసం పట్టుబట్టే అవకాశం లేకపో లేదు. గతంలో లాగా అదే అంశంపై బీజేపీతో విభేదించి తమ మద్దతు వెనుకు తీసుకునే అవకాశమూ లేకపోలేదు. మొత్తానికి 'అబ్ కీ బార్ మోడీ సర్కార్' అన్న నినాదాన్ని సవరించుకుని 'అబ్ కీ బార్ కూటమి సర్కార్' అనక తప్పట్లేదు. ఆ పార్టీ కలలు కంటున్న " ఉమ్మడి పౌరస్మృతి " అమలు గానీ, " జమిలి ఎన్నికలు" గానీ ఎన్డీయే ప్రభుత్వ ఏర్పాటుకు భుజం కాసిన పార్టీలకు అవి ప్రాధాన్యతాంశాలు కానేకావు. కాబట్టి వివాదాల తేనె తుట్టెను కదపకుండా ముందుకు సాగాల్సిన అనివార్యత బీజేపీకి ఉండచ్చు.

చంద్రబాబు కానీ, నితీష్ కానీ ఇప్పటికిప్పుడు ఎన్డీయే నుంచి బయటకు రాకపోవచ్చు. ఒకవేళ వచ్చినా నయానో భయానో ఆ పార్టీలను లొంగదీసుకోవడం బీజేపీ పరివారానికి కొత్తేమీ కాదు. అయిన ఎన్డీయే సర్కారుకు ఢోకా ఏమీ లేదని అనుకోలేం. ఈఏడాది అక్టోబర్‌లో జరగనున్న మహారాష్ట్ర, జార?ండ్, హర్యానా రాష్ట్రాల్లో శాసనసభ ఎన్నికలు చాలా కీలకం. సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా బ్లాక్ బలం పుంజుకుంటేనే%ూ% బీజేపీ బాగా దెబ్బతింది. ఇదే పరిస్థితి అసెంబ్లీ ఎన్నికల్లో సైతం చోటు చేసుకుంటే కచ్చితంగా మోడీ ప్రభుత్వానికి కౌంట్ డౌన్ మొదలయ్యే అవకాశాలను కొట్టిపారేయలేం. అప్పుడు కమలదళంలో అలకలు, భాగస్వామ్య పక్షాలలో లుకలుకలు మొదలవుతాయి. డబుల్ కన్ఫర్మేషన్ కోసం ఎదురుచూసే రాజకీయ పార్టీలు ఇండియా బ్లాక్ వైపు చూసే అవకాశం లేకపోలేదు. ప్రశాంత్ కిషోర్ విశ్లేషణ సైతం ఇందుకు బలాన్ని చేకూరుస్తుంది. ఇండియా బ్లాక్ కూడా తన బలాన్ని కాపాడుకుంటూనే రాజకీయ నిబద్ధతతో వ్యవహరించాల్సిన సందర్భం ఇది.

మొత్తానికి ఉత్తరాదిలో భావోద్వేగాల కన్నా నిరుద్యోగం, అధిక ధరలు, పడిపోయిన జీవనప్రమాణాలు వగైరా అంశాలు చర్చలోకొచ్చాయి. ఓటింగ్ లోనూ వాటి ప్రభావం కనబడింది. ఇది ఆహ్వానించదగ్గ విషయం. వచ్చే ఏడాది రాబోయే 16 ఫైనాన్స్ కమిషన్ నివేదిక, ఆ మరుసటేడు లోక్ సభ నియోజకవర్గాల పునర్విభజన, ఫెడరల్ వ్యవస్థపై సాగే చర్చ కీలకమైనవి. ఈ అంశాల విషయంలో ఏకపక్ష నిర్ణయాలకు బదులు అందరినీ సంప్రదించక తప్పని స్థితి ఏర్పడటం హర్షించదగ్గ పరిమాణం. దేశ ప్రజానీకం ప్రదర్శించిన విజ్ఞతనూ, దానివెనకున్న స్ఫూర్తినీ రాజకీయ పక్షాలన్నీ గ్రహించాలి.